జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికి అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISHED: TG & AP   సంపుటి : 1   సంచిక: 71   ఆదివారం 3 ఆగష్టు - 2025   పేజీలు : 8   వెల 2 /-

Published from : Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

## తెలంగాణలో సరికొత్త స్పోర్ట్స్ పాలసీ.. సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు..



ఆగస్టు 02 (సందేశం టైమ్స్) : లెటజ్ స్టార్ట్ ది గేమ్ అంటోంది తెలంగాణలో రేవంత్ సర్కార్.. పాత క్రీడావిధానాన్ని సమూలంగా మార్చి.. సరికొత్త స్పోర్ట్స్ పాలసీతో దూసుకెళ్తోంది. హైదరాబాద్ వేదికగా జరిగిన తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్ ఫస్ట్ ఎడిషన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నూతన క్రీడా విధానం ఆవిష్కృతమైంది. ఒలింపిక్ పతకాలే మన పాలసీ లక్ష్యమని, ఆ విధంగా తెలంగాణ సర్కార్ దేశానికే ఆదర్శంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. యువత క్రీడామైదానాల్లో లేకపోవడంతో దేశం చాలా నష్టపోతోందన్నారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి స్టేడియమ్‌ను ప్రస్తావించారు. ఉద్యమంలో ముందు భాగంలో నిలబడి పోరాడిన యువత.. గత ప్రభుత్వ విధానాలు సరిగా లేకపోవడం వల్ల వ్యసనాల బారిన పడిందని ప్రభుత్వం భావిస్తోంది. యువతీయువకుల్లోని బలమైన పోరాట స్ఫూర్తిని క్రీడల వైపు మళ్లించాలన్నది సర్కార్ ఆలోచన. క్రీడా విధానంలో రాజకీయాల జోక్యాన్ని తగ్గించాలన్న ఉద్దేశంతో పబ్లిక్, ప్రైవేట్ ఉమ్మడి భాగస్వామ్యంతో కొత్త స్పోర్ట్స్ పాలసీని రూపొందించారు. కార్పొరేట్ కంపెనీల్లో సక్సెస్ స్టోరీ ఉన్నవాళ్లు, క్రీడల్లో రాణించి పతకాలు తెచ్చి దేశానికి గర్వకారణంగా నిలబడ్డవాళ్లు పాలసీలో కీలకంగా మారబోతున్నారు. చదువుల్లోనే కాదు, క్రీడల్లో రాణించేవాళ్లకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలబడుతుందని, అజారుద్దీన్, వీవీఎస్ లక్ష్మణ్, రవికాంత్, సిరాజుద్దీన్, నికత్ జరీన్ లాంటి స్పోర్ట్స్ స్టార్ల అనుభవాన్ని ఉపయోగించుకుంటామని చెప్పారు సీఎం రేవంత్‌రెడ్డి. అన్ని రంగాల్లో ప్రపంచంతో పోటీపడుతున్నాం.. క్రీడల విషయంలో మాత్రం ఎందుకు బలహీనంగా ఉన్నాం.. అని మనల్ని మనం ప్రశ్నించుకోవాలన్నారు. భారత్‌కు బలమైన క్రీడావేదిక కావాలి.. అందులో తెలంగాణ ప్రధానంగా ఉండాలి అని పిలుపునిచ్చారు.

## మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు షాక్.. కేసు నమోదుకు ఆదేశం..



ఆగస్టు 02 (సందేశం టైమ్స్) : మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు బిగ్ షాకిచ్చింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరువు నష్టం దావాపై న్యాయస్థానం విచారణ జరిపింది. మంత్రిపై కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించింది. నాంపల్లి కోర్టు ఆదేశించింది. గతంలో ఫోన్ ట్యాపింగ్ అంశంపై మాట్లాడిన మంత్రి.. సమంత విడాకులపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. విడాకుల అంశంలో మాజీ మంత్రి కేటీఆర్‌పై సంచలన ఆరోపణలు చేశారు. దీంతో ఆయన పరువు నష్టం దావా వేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఈ నెల 21లోపు క్రిమినల్ కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించింది.కేటీఆర్ దాఖలు చేసిన పరువు నష్టం దావాను బీఎన్ఎస్ 356 కింద కోర్టు పరిగణలోకి తీసుకుంది. ఇదే సమయంలో మంత్రి తరపు న్యాయవాది అభ్యంతరాలను న్యాయస్థానం తోసిపుచ్చింది. కేటీఆర్‌పై కొండా సురేఖ చేసిన ఆరోపణలు నిరాధారంగా ఉన్నాయని.. కేసు నమోదుకు ఆదేశాలివ్వాలన్న కేటీఆర్ తరఫు న్యాయవాది వాదనలతో కోర్టు ఏకీభవించింది. ఈ నెల 21లోపు క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆదేశించింది. మరోవైపు ఈ అంశంపై మంత్రి కొండా సురేఖ స్పందించారు. కేసు నమోదుపై తనకు ఎలాంటి సమాచారం లేదన్నారు. కోర్టు నుంచి నోటీసు వచ్చిన తర్వాత దీనిపై స్పందిస్తానని చెప్పారు.

## బనకచర్ల ప్రాజెక్టుకు మేము వ్యతిరేకం..

## ఎంతటి పోరాటానికి అయినా సిద్ధం




హైదరాబాద్,ఆగస్టు 02 (సందేశం టైమ్స్) పోలవరం బనకచర్ల లింక్ ప్రాజెక్టును తమ ప్రభుత్వం వ్యతిరేకిస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. బనకచర్లపై ఏపీ మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యలు సరైనవి కావని తెలిపారు. లోకేష్ వ్యాఖ్యలను ఖండిస్తున్నామని పేర్కొన్నారు. పోలవరం బనకచర్లకు పర్యావరణ అనుమతి లేదని, వ్యతిరేకించిందని గుర్తుచేశారు. (శనివారం)తెలంగాణ సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిట్ చాట్ చేశారు. తానే స్వయంగా తన లెటర్ హెడ్‌పై కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాశానని స్పష్టం చేశారు. బనకచర్లను ఆపేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని చెప్పుకొచ్చారు. బనకచర్లపై తమ స్టాండ్ క్లియర్‌గా ఉందని తెలిపారు. బీఆర్ఎస్ నేతలు నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని.. గులాబీ నేతలు పబ్లిసిటీ కోసం మాత్రమే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు జాగ్రత్తలు తీసుకుంటే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదని తెలిపారు. బీఆర్ఎస్ గాలి మాటలు తప్ప వాస్తవం లేదని విమర్శించారు. బనకచర్ల ప్రాజెక్టుకు తాము వ్యతిరేకమని.. ఎంతటి పోరాటానికి అయినా తాము సిద్ధమని ఉద్ఘాటించారు. కేంద్ర బీజేపీతో టీడీపీ పొత్తు ఉందని మంత్రి నారా లోకేష్ ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడు తున్నారని విమర్శించారు. పోలవరం బనకచర్ల ఇల్లీగల్ ప్రాజెక్టు అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు.

## పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చే మత్తు పదార్థాలపై స్పెషల్ డ్రైవ్

హైదరాబాద్:ఆగస్టు 02 (సందేశం టైమ్స్): ఎన్డీపీఎస్(నార్కోటిక్, డ్రగ్స్, సైకోట్రోఫిక్) పదార్థాలపై ఏక్సైజ్ శాఖ అధికారులు మూడు రోజులు పాటు (శని, ఆది, సోమవారాల్లో) స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా రోడ్లపై తనిఖీలు, రైళ్లలో చెకింగ్లు నిర్వహించనున్నారు. డ్రగ్స్ ని గమ్యానికి చేర్చడానికి అక్రమార్కులు అనేక రకాల మార్గాలను అన్వేషిస్తుంటారు.

ఎక్సైజ్ శాఖ నిఘా

ఏ దారిలో వెళితే పోలీసులకు, ఎక్సైజ్తో పాటు నిఘా సంస్థలకు పట్టుబడకుండ చేరుకోవాలని కొత్త కొత్త పద్దతులను పాటిస్తూ ఉంటారు. అక్రమంగా రవాణ అవుతున్న గంజాయి, డ్రగ్స్ ను పట్టు కోవడానికి ఎత్తులకు పై ఎత్తులు వేసి అక్రమార్కుల ఆటలను కట్టించడానికి ఎక్సైజ్ శాఖ టీమ్ లు పోటీ పడుతుంటారు. ఎవరిదిపై పై చేయి అయితే వారి పంట పండినట్లవు తుంది. ఎక్సైజ్ శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డెరెక్టర్ షానవ్వాజ్ ఖాసీం ఇప్పటికే పలు రకాల స్పెషల్ డెవ్స్ చేపట్టి అక్రమ రవాణదారుల భరతం పట్టారు. ఈ సారి మరో అడుగు ముందుకు వేసి ఎన్ఫోర్స్మెంట్ డెరెక్టర్ కొత్త తరహాలో తనిఖీలు, దాడులు చేపట్టడానికి మూడు రోజుల పాటు వినూత్న రీతిలో చర్యలకు ఆదేశాలిచ్చారు.

## సృష్టి కేసు..

## గ్రామీణ ప్రాంతాలే వారి టార్గెట్!

ఆగస్టు 02 (సందేశం టైమ్స్) : సృష్టి కేసు దర్యాప్తులో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ దారుణమైన ఘటనలో నిందితులు పేదల నిస్సహాయతను ఆసరాగా చేసుకుని వారి పిల్లలను అక్రమంగా కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఏజెంట్లు కళ్యాణి, సంతోషి ఈ దందాలో కీలక పాత్ర పోషించినట్లు దర్యాప్తులో తేలింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో క్యాంపులు ఏర్పాటు చేసి, డబ్బు ఆశ చూపి పిల్లలను కొనుగోలు చేసినట్లు వారు తెలిపారు. ఇది పేదల ఆర్థిక పరిస్థితులను దుర్వినియోగం చేసుకుని సాగించిన నేరంగా స్పష్టమవుతోంది.

విశాఖ, విజయవాడ కేంద్రాలుగా అక్రమ రవాణా

పోలీసుల విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం, నిందితులు విశాఖపట్నం మరియు విజయవాడలను ప్రధాన కేంద్రాలుగా చేసుకుని ఈ అక్రమ కార్యకలాపాలను నిర్వహించారు. ఈ ప్రాంతాల నుండి పిల్లలను డెలివరీ పేరుతో తీసుకువచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఇది ఒక వ్యవస్థీకృత నేరమని, దీని వెనుక పెద్ద ముఠా ఉండి ఉంటుందని అనుమానిస్తున్నారు. పిల్లలను అక్రమంగా కొనుగోలు చేసి, వారిని ఎక్కడికి తరలించారు, ఎవరికి విక్రయించారు అనే విషయాలపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

త్వరలో పూర్తి వివరాలు వెల్లడి

ఈ కేసులో మరిన్ని కీలక వివరాలను రాబోయే వారంలో వెల్లడిస్తామని పోలీసులు ప్రకటించారు. ఈ దారుణమైన ఘటనకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పేదల అమాయకత్వాన్ని, అవసరాలను ఆసరాగా చేసుకుని ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి విషయాలు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు ప్రజలకు సూచిస్తున్నారు.

## ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు




బెంగళూరు,ఆగస్టు 02 (సందేశం టైమ్స్) : అత్యాచారం కేసులో జనతాదళ్ సెక్యులర్ మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ కు బెంగళూరు ప్రత్యేక కోర్టు శనివారం నాడు జీవిత ఖైదు విధించింది. రూ.10 లక్షల జరిమానా కూడా విధించింది. ఇందులో రూ.7లక్షలు బాధితురాలికి ఇవ్వాలని ఆదేశించింది. ప్రజ్వల్‌ను ఈ కేసులో ప్రత్యేక కోర్టు శుక్రవారం నాడు దోషిగా నిర్ధారించింది. తీర్పును శనివారానికి వాయిదా వేసింది. కాగా, తాజాగా తీర్పును వెలువరించింది.పలువురు మహిళలపై ప్రజ్వల్ లైంగిక దాడులకు పాల్పడినట్టు చూపిస్తూ 2,000కు పైగా వీడియో క్లిప్‌లు సోషల్ మీడియాలో వెలుగు చూడటం సంచలనమైంది. దీనిపై 2024లో ఆయనపై నాలుగు క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. ప్రజ్వల్ కుటుంబానికి చెందిన ఫామ్ హౌస్‌లో పని చేసే మహిళ 2024 ఏప్రిల్‌లో మొదటగా ఆయనపై ఫిర్యాదు చేసింది. 2021 నుంచి పదేపదే తనపై అత్యాచారం చేశారని, బయటకు చెబితే వీడియోలు విడుదల చేస్తామని బెదిరిస్తూ బ్లాక్ మెయిల్ చేశారని ఆమె తన ఫిర్యాదులో ఆరోపించింది.

# వ్యవసాయ భూముల్లో గంజాయి మొక్కలు తనిఖీలు

## ఎస్ఐ కోటేశ్వరరావు




సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 2ఆగస్టు సంగారెడ్డి జిల్లా: నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో శనివారం జిల్లా ఎస్పీ పరితోష్ పంకత్,ఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి, నారాయణఖేడ్ సిఐ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్ఐ కోటేశ్వరరావు మరియు పోలీస్ సిబ్బంది తో కలిసి మండల పరిధిలోని వివిధ గ్రామ శివారులో గల పత్తి, సోయా, పలు రకాల పంట చేనులలో ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.అనంతరం ఎస్ఐ కోటేశ్వరరావు మాట్లాడుతూ... మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలకూ ముఖ్య గమనిక ఎవరైనా గ్రామంలో గంజాయి సాగు చేసిన రవాణా చేస్తున్న పట్టుబడితే కేసు నమోదు చేసి జైలుకు పంపడం జరిగింది మరియు కొత్త చట్టం ప్రకారం ఆస్తులను కూడా గవర్నమెంట్ అటాచ్ చేస్తుంది అని పేర్కొన్నారు.అనంతరం ఎవరైనా పట్టుబడితే వారికి ప్రభుత్వం నుండి వచ్చే ఎలాంటి పథకాలకు అర్హతలు కారు అని తెలిపారు.ఎవరన్నా సాగు చేసిన పోలీస్ వారికి తెలియజేయాలి వారి వివరాలు కూడా గోప్యంగా ఉంచబడును అని సూచించారు.

# నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేయత.

## జీఎంఆర్ ఫౌండేషన్ బృందం



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 2ఆగస్టు సంగారెడ్డి జిల్లా: నారాయణఖేడ్ నియోజకవర్గంలో కల్హేర్ మండల పరిధిలోని మార్డి గ్రామానికి చెందిన జోగు అంజమ్మ ఎంతో ఇబ్బందుల్లో ఉన్న విషయాన్ని గ్రామ పెద్దలు గ్రామస్థులు జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుబ్బిపు మచ్చేందర్ కు తెలుపగా వెంటనే స్పందించి శనివారం జోగు అంజమ్మ కుంటుంబానికి జీఎంఆర్ ఫౌండేషన్ బృందం స్వయంగా వారి నివాసానికి వెళ్లి నెల సరిపడే నిత్యావసర సరుకులు అందజేయడం జరిగింది.అనంతరం జీఎంఆర్ ఫౌండేషన్ బృందం మాట్లాడుతూ... అన్ని విధాలుగా కుటుంబానికి అండగా ఉంటామని మనోధైర్యాన్ని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జీఎంఆర్ ఫౌండేషన్ ప్రతినిధుల గుబ్బిపు శ్రీనివాస్, గుబ్బిపు బాలరాజ్, గుబ్బిపు నర్సింలు,హర్షవర్ధన్ రెడ్డి,శ్రీనివాస్ సాగర్,సాలె నర్సింలు, కురుమ లక్ష్మణ్, కార్యక్రమం రాజు,సుందరి తదితరులు ఉన్నారు.

# ఆందోల్,జనహిత పాదయాత్ర



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 2ఆగస్టు: అందోల్ కాంగ్రెస్ జనహిత పాదయాత్ర సక్సెస్ అయింది.మంత్రి దావోద రాజనర్సింహ పిలుపుతో వేలాదిగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలివచ్చారు. సంగుపేట చౌరస్తాలో ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు మంత్రి దామోద రాజనర్సింహ ఘన స్వాగతం పలికారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఐస్కరించారు.సంగుపేట చౌరస్తా నుండి జోగిపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు ఘనంగా జనహిత పాదయాత్ర కొనసాగింది. ఈ పాదయాత్రలో ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు దామోదర్ రాజనర్సింహ పొన్నం ప్రభాకర్ వివేక్ ఎంపీ సురేష్ శెట్కార్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, యువ నాయకురాలు త్రిష రాజ నరసింహ, జోగిపేట్ మున్సిపాలి టీమాజీ కౌన్సిలర్ చిట్టి బాబు, సురేందర్ గౌడ్, డాకూరి శివశంకర్, పట్లోళ్ల ప్రవీణ్, రంగా సురేష్, పిట్ల లక్ష్మణ్, మైనార్టీ నాయకులు మహమ్మద్ నజీర్, మహమ్మద్ ఖాలిద్, తదితరులు, యువ నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను పరిశీలించారు.

# మౌంట్పోరీ హై స్కూల్లో వైద్య శిబిరం






సందేశం టైమ్స్ : సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి 2ఆగష్టు సంగారెడ్డి జిల్లా: జహీరాబాద్ పట్టణంలోని మౌంట్పోరీ హై స్కూల్లో శనివారం సిటీ సెంటర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్వాసకోశ,పిల్లల వైద్య శాస్త్రం,దంత వైద్యం,గుండె సంబంధిత వ్యాధుల నిపుణులు విద్యార్థులకు వైద్య సేవలు అందించారు. వివిధ తరగతుల విద్యార్థులకు బీపీ,పల్స్,శ్వాస సమస్యలు,దంత సమస్యలపై వైద్యులు పూర్తిస్థాయిలో పరీక్షలు చేశారు.

ఈ సందర్భంగా మౌంట్పోరీ స్కూల్ కరస్పాండెంట్ సుభాష్ పాటిల్,సిటీ సెంటర్ హాస్పిటల్ ఇన్చార్జ్ శుక్ల వర్ధన్ రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. పిల్లల ఆరోగ్యంపై అవగాహన కల్పించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని నిర్వాహకులు తెలిపారు.

# భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలి



హైదరాబాద్,ఆగస్టు 02 సందేశం టైమ్స్ : రాష్ట్రంలో మిగిలిపోయిన భాషా పండి తులకు పదోన్నతులు కల్పించాలని భాషా పండితుల అసోసియేషన్స్ డిమాండ్ చేస్తున్నాయి. పాఠశాల విద్య శాఖ రాష్ట్రం లోని ఉపాధ్యాయులకు పదోన్నతుల కోసం షెడ్యూల్ జారీ చేసిన నేపథ్యంలో గతంలో భాషా పండితుల నుంచి స్కూల్ అసిస్టెంట్స్ ఉన్నతీకరించగా వారిలో మిగిలిపోయిన మరో వెయ్యి మందికి పదోన్నతులు కల్పించాలని సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి.

పదోన్నతులు కల్పించాలని డిమాండ్

పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించినందుకు ప్రభుత్వానికి స్టేట్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ కృతజ్ఞతలు తెలిపింది. 2024లో పదోన్నతి పొందలేక మిగిలిపోయిన భాషా పండితులందరికీ పదోన్నతి కల్పించాలని ఎస్ ఎల్‌ఏ టిజి రాష్ట్ర అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి గౌరీ శంకర్ రావు డిమాండ్ చేశారు. మిగిలిన సబ్జెక్ట్స్ పరంగా కొన్ని సమస్యలు తలెత్తినా, మనోవేదనకు గురయ్యే భాషా పండితులకు మాత్రం తక్షణమే పదోన్నతి కల్పించాలన్నారు. విభజనకు ముందున్న జిల్లా కేంద్రాల్లో ఏర్పడ్డ ఇబ్బందులను సరిచూసి మిగిలిపోయిన భాషా పండితులకు వెంటనే పదోన్నతులు కల్పించాలన్నారు. పాఠశాల విద్యాశాఖ ఉపాధ్యా యులకు వివిధ పండిత స్థాయిలలో పదోన్నతులకు పచ్చజెండా ఊపుతూ షెడ్యూల్ విడుదల చేయడం పట్ల రాష్ట్రీయ ఉపాధ్యాయ పరిషత్ తెలంగాణ (ఆర్ యుపిపి టిజి) హర్షం వ్యక్తం చేసింది.

# ప్రయాణికులకు గమనిక..

## శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కు రెడ్ అలెర్ట్




హైదరాబాద్,ఆగస్టు 02 సందేశం టైమ్స్ : శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కు నిఘా వర్గాల అధికారులు రెడ్ అలెర్ట్ ప్రకటించారు. ఆగస్టు 15వ తేదీను పురస్కరించుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. ప్రయాణికుల భద్రతా రీత్యా ఎయిర్ పోర్టుకు సందర్శకుల అనుమతులను నిలిపివేశారు. అనుమానితుల పట్ల సీఐఎస్ఎఫ్ సెక్యూరిటీ అధికారులు నిఘా ఉంచారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ చుట్టూ ఉన్న ప్రహారీని క్షుణ్ణంగా తనిఖీలు చేశారు భద్రతా సిబ్బంది. ఎయిర్ పోర్టులో సీఐఎస్ఎఫ్, రక్షణ సెక్యూరిటీ, స్థానిక పోలీసులు సముక్తంగా తనిఖీలు నిర్వహించారు

# ప్రభుత్వ సొమ్ము తిన్నవాళ్లను తిరిగి కక్కిస్తాం..

## మహేష్ గౌడ్ స్ట్రాంగ్ వార్నింగ్

సంగారెడ్డి,ఆగస్టు 02 సందేశం టైమ్స్ : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. కేసీఆర్ దోషి అని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చెప్పిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల రూపాయలు వృథా చేసి తెలంగాణను కేసీఆర్ అప్పులపాలు చేశారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తేల్చి చెప్పిందని అన్నారు. ఇంజనీర్లు చెప్పింది కేసీఆర్ వినకుండా తన సొంత లాభం మాత్రమే చూసుకున్నారని విమర్శించారు. (శనివారం) ఆందోలు మండలం సంగుపేటలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్

# 15 నుంచి ప్లాస్టిక్ రహితంగా రాష్ట్ర సచివాలయం



అమరావతి,ఆగస్టు 02 (సందేశం టైమ్స్): సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను రాష్ట్రం నుం చి తరిమికొట్టాలన్న లక్ష్యం దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. వచ్చే ఏడాది జూన్ 5 నాటికి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలన్నది సీఎం చంద్రబాబు ఆకాంక్ష. అధికార యంత్రాంగం ఆచరణ దిశగా అడుగులు వేస్తోంది. రాష్ట్ర సచివాలయాన్ని ఈనెల 15 నాటికి 'ప్లాస్టిక్' రహితంగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. అమలు పర్యవేక్షణకు టాస్క్‌ఫోర్స్ ఏర్పాటయింది. జీఏడీ ప్రిన్సిపల్ సెక్రటరీ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. శుక్రవారం సచివాలయంలో శిక్షణ, అవగాహణ సమావేశాన్ని నిర్వహించారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్ మాట్లాడుతూ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల పర్యావరణం, మనిషి ఆరోగ్యానికి కలిగే నష్టాలను వివరించారు. సచివాలయంలోకి సింగిల్ యూజ్ ప్లాసిక్ వస్తువులు తీసుకురాకుండా గేటు వద్దే నిలుపుదల చేయాలని ఆదేశించారు. సచివాలయ బ్లాకుల్లో ఆర్వో ప్లాంట్ల ద్వారా తాగునీరు అందుబాటులో ఉంచాలని, ఘన, ద్రవ్య వ్యర్థాల సేకరణకు మూడు రకాల డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేయాలని, ఎమ్మెల్వోలు బాధ్యత తీసుకోవాలని సూచించారు. అలాగే సచివాలయ ఉద్యోగులందరికీ సీఆర్‌డీఏ ద్వారా స్టీల్ వాటర్ బాటిల్స్ అందిస్తామని చెప్పారు.

# పింఛన్ల సొమ్ము రూ.2.50లక్షల చోరీ

## అప్పటికప్పుడు రెవెన్యూ సిబ్బంది చందాలు.. లబ్ధిదారులకు పంపిణీ




%నరసాపురం, ఆగస్టు 02 (సందేశం టైమ్స్):లబ్ధిదారులకు చెల్లించాల్సిన రూ.2.50 లక్షల పింఛను సొమ్మును ఓ వీఆర్వో తన బైక్ డిక్కీలో పెట్టగా ఆగంతకులు కొట్టేశారు. ఈ ఘటన పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో వెలుగుచూసింది. బాధితుడు, ఐదో వార్డు సచివాలయ వీఆర్వో లక్ష్మీగణపతి పోలీసులకిచ్చిన ఫిర్యాదు మేరకు.. గురువారం మునిసిపల్ అధికారుల నుంచి పింఛన్ల సొమ్ము రూ.2.50 లక్షల నగదును తీసుకున్నారు. ఆ సొమ్మును శుక్రవారం పంపి ణీ చేయాల్సి ఉండగా, బైక్ డిక్కీలో పెట్టుకుని, పట్టణంలోని తెలగా కళ్యాణ మండపంలో జరుగుతున్న బంధువుల వివాహానికి వెళ్లారు. రాత్రి ఇంటికి వెళ్లి చూసే సరికి బైక్ డిక్కీలో సొమ్ము లేదు. వెంటనే అధికారులకు తెలియజేశాడు. తోటి రెవెన్యూ సిబ్బంది అప్పటికప్పుడు చందాలుగా వేసుకుని రూ. 2.50లక్షలు పోగు చేశారు. ఆ మొత్తాన్ని వీఆర్వో శుక్రవారం లబ్ధిదారులందరికీ పంపిణీ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జయలక్ష్మి చెప్పారు.

# అటవీ ప్రాంతాలపై సమగ్ర నివేదిక తయారీకి కమిటీ నియామకం



అమరావతిఆగస్టు 02 (సందేశం టైమ్స్): సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా అటవీ ప్రాంతాలపై సమగ్ర నివేదిక సమర్పించడానికి ప్రభుత్వం శుక్రవారం నిపుణుల కమిటీని నియమించింది. అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన 10 మంది సభ్యులు ఉంటారు. చట్ట ప్రకారం గుర్తించబడిన, వర్గీకరించబడిన, భూయాజమాన్యంతో సంబంధం లేకుండా 'అడవి'గా ఉన్న ప్రాంతాలను గుర్తించాలని, గతంలో అడవిగా ఉండి, క్షీణించిన, తొలగించబడిన, శుభ్రం చేయబడిన భూమిగా మారిన ప్రాంతాలను గుర్తించాలని, ప్రభుత్వ, ప్రైవేట్ వ్యక్తులకు చెందిన తోటలు, తీగ చెట్లతో కప్పబడిన ప్రాంతాలను గుర్తించి, నెలలోగా నివేదిక సమర్పిచాలని ప్రభుత్వం నిర్దేశించింది. భూపరిపాలన శాఖ అడిషనల్ చీఫ్ కమిషనర్ చైర్మన్‌గా మరో కమిటీని నియమించింది. దీనిలో సీసీఎల్‌ఏ, అటవీ, గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ప్రతిని?ధులు సభ్యులుగా ఉంటారు.

# పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో శ్యామ్ విజయదుందుభి

కాకినాడ(కార్పొరేషన్), ఆగస్టు 02 (సందేశం టైమ్స్):పోలీస్ కానిస్టేబుల్స్-2025 ఫలితాల్లో కాకినాడ శ్యామ్ ఇనిస్టిట్యూట్ అభ్యర్థులు విజయదుందుభి మోగించారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించడమే కాకుండా అత్యధిక పోస్టులను కైవసం చేసుకుంది. ఫలితాల వివరాలను శ్యామ్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ జి.శ్యామ్ విలేకరులకు వెల్లడించారు. రాష్ట్రంలో అన్ని జిల్లాలకు కలిపి 6,014 ఉద్యోగాలకు 4,005 ఉద్యోగాలను తమ సంస్థకైవసం చేసుకుందన్నారు. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ కోచింగ్ ద్వారా, టెస్ట్ సిరీస్, మెటీరియల్ ప్రోగ్రామ్ ద్వారా అభ్యర్థులు ఈ విజయాన్ని సాధించారని తెలిపారు. ప్రధానంగా సివిల్ కానిస్టేబుల్ విభాగంలో 168/200 మార్కులతో విశాఖపట్నానికి చెందిన జి.నానాజీ (రి.నెం.4434322) రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించాడని చెప్పారు. మహిళల విభాగంలో 159/200 మార్కులతో విజయనగరానికి చెందిన జి.రమ్యమాధురి (రి.నెం.4318582) రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఏపీఎస్పీ విభాగంలో 144.5/200 మార్కులతో విశాఖపట్నానికి చెందిన ఎం.అచ్యుతరావు (రి.నెం.4008213) ప్రథమ ర్యాంకు సాధించినట్టు శ్యామ్ వెల్లడించారు.

# 2.68 లక్షల మంది.. రూ.182.74 కోట్లు

## నేడు అన్నదాత సుఖీభవ పథకం నగదు జమ

## %తూర్పువీరాయపాలెంలో ప్రారంభించనున్న సీఎం



రైతులతో ముఖాముఖి కోసం తూర్పువీరాయపాలెం వద్ద పొలాల్లో ఏర్పాటు చేసిన నులక మంచాలు


ఒంగోలు కలెక్టరేట్ ఆగస్టు 02 (సందేశం టైమ్స్):సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా అన్నదాత సుఖీభవ పథకానికి శనివారం నుంచి ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. రాష్ట్రవ్యాప్తంగా 46.85 లక్షల మంది రైతులకు పథకం వర్తించనుంది. జిల్లాలో 2,68,165 మందిని అర్హులుగా గుర్తించారు. ఏడాదికి రూ.20వేల నగదును లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు మూడు విడతలుగా జమచేయనున్నారు. మొత్తం రూ.20వేలలో కేంద్రం పీఎం కిసాన్ పథకం కింద రూ.6వేలు, రాష్ట్రప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.14వేలు ఇస్తున్నాయి. అందులో తొలివిడత కేంద్రం రూ.2వేలు, రాష్ట్రం రూ.5వేలు వెరసి రూ.7వేలను శనివారం జమ చేయనున్నాయి. తొలివిడత జిల్లాలో 2,68,165 మంది రైతులకు రూ.182.74కోట్లు నగదు జమకానుంది. అందులో రాష్ట్రప్రభుత్వం నుంచి రూ.134.08 కోట్లు, కేంద్రం నుంచి రూ.48.66 కోట్లు అందనున్నాయి. ఇదిలా ఉండగా లబ్ధిదారులు జిల్లాలో అత్యధికంగా దర్శి నియోజకవర్గంలో ఉన్నారు. అందువల్ల దర్శి మండలం తూర్పువీరాయపాలెం నుంచి ఈ పథకాన్ని సీఎం చంద్రబాబు శనివారం ప్రారంభించనున్నారు.

# సంపాదకీయం

## సిందూర్ విజయాలు, పాలకుల వైఫల్యాలు

పార్లమెంటు ఉభయ సభలలో గత వారం ఆపరేషన్ సిందూర్‌పై చర్చ జరిగింది. ఆ సైనిక చర్య లక్ష్యాలు నెరవేరాయని, తత్కారణంగా దాన్ని తుదకు (తాత్కాలికంగా) విరమించడం జరిగిందని, మన సైనిక కార్యకలాపాలు సాధారణమైన క్రమ పద్ధతికి వచ్చాయనే అభిప్రాయాన్ని ప్రభుత్వం కలిగించింది. పరిస్థితి నిజంగా అలా ఉన్నదా? లేదు. ప్రభుత్వం కలిగించిన అభిప్రాయం తప్పు. నిజమేమిటంటే మన సైన్యం ఒక కఠినమైన ఆట ఆడుతుండగా ప్రభుత్వం బలవంతంగా బంతిని లాక్కోవడం జరిగింది! మన సైనిక దళాల ధైర్య సాహసాలకు జేజేలు. ఆపరేషన్ సిందూర్ కొన్ని కట్టుకథలను బద్దలుగొట్టింది. అపోహలు, తప్పుడు నమ్మకాలను తొలగించింది. పాకిస్థాన్‌పై యుద్ధం, విజయ సాధన చాలా సులభంబీ సంప్రదాయ యుద్ధంలో భారత్ ఆధిక్యత చెక్కు చెదరకుండా కొనసాగుతుందిబీ భారత్‌కు ప్రపంచ వ్యాప్తంగా మిత్ర దేశాలు ఉన్నాయి, పాకిస్థాన్‌కు శ్రేయోభిలాషులు ఎవరూ లేరు మొదలైనవే ఆ కట్టుకథలు.మన సైనిక దళాల నాయకత్వం విలక్షణరీతిలో వ్యవహరించింది. సైనిక చర్యలకు ఉదాహరణప్రాయంగా ఆపరేషన్ సిందూర్‌ను అవి నిర్వహించాయి. సైనిక కార్యాచరణ విషయంలో స్వేచ్ఛనివ్వాలని ప్రభుత్వాన్ని సైన్యం కోరింది. సైన్యం అభ్యర్థనను సర్కార్ అంగీకరించింది. సైనిక చర్యకు సంకల్పించింది, తొట్ట తొలుత రంగంలోకి దిగింది భారత సైన్యమే గనుక దానికి సహజంగానే ప్రారంభ సానుకూల ప్రయోజనాలు దక్కాయి: పాకిస్థాన్ భూభాగాలలోను, ఆక్రమిత కశ్మీర్‌లోను ఉన్న తొమ్మిది వేర్వేరు ఉగ్రవాద స్థావరాలపై కేవలం కొన్ని నిమిషాల వ్యవధిలో చేసిన దాడులు సంపూర్ణంగా విజయవంతమయ్యాయి. ఉగ్రవాద కార్యకలాపాల సదుపాయాలు, సాధనాలు సమస్తమూ ధ్వంసమైపోవడంతో పాటు పలువురు ఉగ్రవాదులు హతులయ్యారు. అయితే పాకిస్థాన్ సైనిక దళాలు త్వరితగతిన కోలుకున్నాయి. చైనాలో తయారైన యుద్ధ విమానాలు , చైనా ఉత్పత్తి చేసిన మిస్సైల్స్ తుర్కియే సరఫరా చేసిన డ్రోన్‌లతో మే 7%-%8 రాత్రి, పాకిస్థాన్ ప్రతిదాడులు నిర్వహించింది.తమ వ్యూహ సంబంధిత లోపాలు, లొసుగులను మన సైనిక దళాల నాయకత్వం వెన్వెంటనే గుర్తించి, కొత్త యుద్ధ తంత్రంతో పాకిస్థాన్‌ను ఎదుర్కొన్నది. అదీ సరైన, సమర్థ నాయకత్వం. పునః ప్రారంభమైన సైనిక చర్యలు మే 9, 10 తేదీల్లో పాకిస్థాన్‌లోని 11 సైనిక వైమానిక స్థావరాలను తీవ్రంగా దెబ్బతీశాయి. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా సహజంగానే భారత సైన్యానికి కొన్ని నష్టాలు వాటిల్లాయి. అత్యున్నతస్థాయి సైనికాధికారులు ఈ వాస్తవాన్ని అంగీకరించారు. ఇది, సమర్థ నాయకత్వానికి మరొక ఉదాహరణ. మరి మన రాజకీయ నాయకత్వం కూడా సైనిక నాయకత్వం మాదిరిగా వ్యవహరించిందా? లేదు. తన తప్పులను అంగీకరించలేదు. నష్టాలు వాటిల్లినట్టు ఒప్పుకోలేదు (తలను ఇసుకలో దూర్చి తననెవరూ చూడటం లేదని భావించే) ఉష్ట్రపక్షిలా మన రాజకీయ నాయకత్వం వ్యవహరించింది. ఆపరేషన్ సిందూర్‌లో ఒక 'నిర్ణయాత్మక విజయం' సమకూరిందని పదే పదే ప్రకటించింది. నిజమేనా? నిర్ణయాత్మక విజయం సమకూరి ఉన్నట్టయితే తనకు సానుకూలంగా ఉన్న పరిస్థితులను మరిన్ని సైనిక విజయాల సాధనకు ఎందుకు ఉపయోగించుకోలేదు? పాకిస్థాన్ ప్రభుత్వం నుంచి రాజకీయ రాయితీలను డిమాండ్ చేసి ఎందుకు పొందలేదు? పాకిస్థాన్ డీజీఎమ్ఓ (డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్) ఫోన్ చేసీ చేయగానే ఎందుకు సానుకూలంగా ప్రతిస్పందించారు? కాల్పుల విరమణకు షరతులు ఎందుకు విధించలేదు? ఈ ప్రశ్నలకు ప్రభుత్వం నుంచి సమాధానాలు లేవు (యుద్ధంలో ఒక నిర్ణయాత్మక విజయానికి తిరుగులేని ఉదాహరణ డిసెంబర్ 16, 1971న పాకిస్థాన్ సైనికాధికారి జనరల్ నియాజీ భారత సైనికాధికారి జనరల్ అరోరాకు లొంగిపోవడం).ఆపరేషన్ సిందూర్ సందర్భంగా నెలకొన్న ఒక వాస్తవాన్ని మన రాజకీయ నాయకత్వం అంగీకరించలేదు: పాకిస్థాన్, చైనాలు తమ సైనిక, రాజకీయ సంబంధాలను మరింతగా పటిష్ఠం చేసుకున్నాయి. పాకిస్థాన్‌కు కొత్త తరం యుద్ధ విమానాలు, మిస్సైల్స్‌ను చైనా సరఫరా చేస్తోంది. తాము ఉత్పత్తి చేసిన సైనిక సామగ్రి మన్నికను ఆపరేషన్ సిందూర్ సందర్భంగా చైనా పరీక్షించుకున్నది. బీజింగ్%-%ఇస్లామాబాద్ సైనిక బంధం ఆపరేషన్ సిందూర్‌లో స్పష్టంగా కనిపించింది. రాజకీయ రంగంలో చైనా విదేశాంగమంత్రి వాంగ్ యి 'ఉగ్రవాదంపై పాకిస్థాన్ నిశ్చయాత్మక చర్య'ను ప్రశంసించారు. పాకిస్థాన్‌కు అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ, ప్రపంచ బ్యాంక్, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్‌లు భారీ మొత్తంలో రుణాలు మంజూరు చేసేందుకు చైనా సంపూర్ణ మద్దతునిచ్చింది.అమెరికాతో పాకిస్థాన్ (కనీసం పాకిస్థాన్ సైన్యం) బంధం మరింతగా దృఢతరమవడం మరొక వాస్తవం. పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ అసీమ్ మునీర్‌ను అధ్యక్షుడు ట్రంప్ వైట్ హౌస్‌లో విందుకు ఆహ్వానించారు. దేశ సార్వభౌమాధినేత లేదా ప్రభుత్వాధినేత కాని వ్యక్తులకు మున్నెన్నడూ ఇటువంటి గౌరవం లభించలేదు. 'యుద్ధాన్ని కొనసాగించకుండా, ముగించినందుకు జనరల్ మునీర్‌కు ట్రంప్ కృతజ్ఞతలు చెప్పారు. తన విజ్ఞప్తి మేరకే కాల్పుల విరమణకు భారత్, పాకిస్థాన్‌లు అంగీకరించాయని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆ రెండు దేశాల మధ్య అణు యుద్ధాన్ని తానే నివారించానని ట్రంప్ పదే పదే చెప్పుకున్నారు. ఆపరేషన్ సిందూర్ విషయమై ప్రభుత్వాన్ని నిలదీస్తున్న ప్రతిపక్షాలను ప్రధానమంత్రి, హోం మంత్రి ఘాటుగా విమర్శించారే గానీ అమెరికా, చైనా అధ్యక్షులు, వారి విదేశాంగ మంత్రుల ప్రకటనలను ఖండించే సాహసం చేయలేకపోయారు. ప్రతిపక్షాల విమర్శలు నిరాధారమైనవని ఎందుకు నిరూపించలేకపోయారు?

# దశలవారీగా డిగ్రీ అధ్యాపకుల నిరసనలు



అమరావతి ఆగస్టు 02 (సందేశం టైమ్స్): వివిధ సమస్యలపై దశలవారీగా నిరసనలు చేపట్టేందుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకుల జేఏసీ పిలుపునిచ్చింది. ఈనెల 7న నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావాలని, 11వ తేదీ నుంచి భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని, 18న విజయవాడలోని ధర్నాకు హాజరుకావాలని లెక్చరర్లను కోరింది. 'ఎన్నిసార్లు అడిగినా డిగ్రీ అధ్యాపకుల బదిలీలు చేపట్టడంలేదు. గతంలో ఎయిడెడ్ కాలేజీలకు గ్రాంట్ నిలిపివేసినప్పుడు జీవో 42 తీసుకొచ్చిన ప్రభుత్వ లెక్చరర్ పోస్టుల్లో ఎయిడెడ్ లెక్చరర్లను నియమించింది. అనంతరం ఎయిడెడ్ కాలేజీలకు గ్రాంట్ పునరుద్ధరించినా వారిని అక్కడే కొనసాగిస్తోంది. దీనిపై ఎన్నిసార్లు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా స్పందించలేదు' అని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 26 రాష్ట్రాల్లో డిగ్రీ అధ్యాపకులను అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్లుగా మార్చారని, ఏపీలో ఇప్పటికీ అధ్యాపకులుగానే కొనసాగిస్తున్నారని తెలిపారు.

# మేజిస్ట్రేట్లపై శాఖాపరమైన చర్యలే

## గత నెల ఇచ్చిన సర్క్యులర్‌లో మార్పులు



అమరావతి,ఆగస్టు 02 (సందేశం టైమ్స్): సామాజిక మాధ్యమాలలో అనుచిత, అసభ్యకర పోస్టులకు సంబంధించిన కేసులలో నిందితులకు రిమాండ్ విధించేప్పుడు తాము ఇచ్చిన సర్క్యులర్‌లోని అంశాలను తూ.చ. తప్పకుండా పాటించాలని పేర్కొంటూ గత నెల 5న హైకోర్టు సర్క్యులర్ జారీ చేసింది. అయితే.. ఆ సర్క్యులర్‌లో పేర్కొన్న అంశాల్లో లోపాలు ఉన్నాయని కొందరు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో సదరు సర్క్యులర్‌లోని లోపాలను సరిచేస్తూ రిజిస్ట్రార్ జ్యుడీషియల్ కమలాకర్‌రెడ్డి సవరణ సర్క్యులర్‌ను విడుదల చేశారు. 1) సోషల్ మీడియాలో అనుచిత, అభ్యంతరకర ఒక పోస్టు, వ్యాఖ్య పెట్టినందుకు వివిధ పోలీస్ స్టేషన్లలో బహుళ ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారని, నిందితులకు రిమాండ్ విధించే సమయంలో మేజిస్ట్రేట్లు అర్నేష్ కుమార్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని గత సర్క్యులర్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం.. భారతీయ న్యాయ సంహిత-2023 ప్రకారం ఏడేళ్లలోపు శిక్షకు వీలున్న కేసులలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలు అనుసరించాలని తెలిపారు. 2) ఇమ్రాన్ ప్రతాప్ గాధి వర్సెస్ స్టేట్ ఆఫ్ గుజరాత్ కేసు మేరకు.. ప్రసంగం, రచన, కళాత్మక వ్యక్తీకరణకు సంబంధించి అందిన ఫిర్యాదులలో ఎఫ్ఐఆర్ నమోదుకు ముం దు బీఎన్ఎసఎస్ సెక్షన్ 173(3) కింద పోలీసులు ప్రాథమిక విచారణ జరపాలి. డీఎస్పీ నుంచి అనుమతి తీసుకోవాలి. 14 రోజుల్లో ప్రాథమిక విచారణ ముగించాలని గత సర్క్యులర్‌లో పేర్కొన్నారు. తాజాగా సుప్రీంకోర్టు నిర్ణయం మేరకు 3 నుంచి ఏడేళ్లలోపు శిక్షకు వీలున్న్నరాలకు సంబంధించిన కేసులలో బీఎన్ఎసఎస్ సెక్షన్ 173(3)ని అనుసరించారా? అనేది మేజిస్ట్రేట్లు నిర్ధారించుకోవాలని సూచించారు.

# జూలైలో జీఎస్టీ వసూళ్లు రూ.2,930 కోట్లు




అమరావతి,ఆగస్టు 02 (సందేశం టైమ్స్): రాష్ట్రంలో జూలైలో నికరంగా రూ.2,930 కోట్ల జీఎస్టీ వసూలైంది. గతేడాది జూలైలో వసూలైన నికర జీఎస్టీ కంటే 12.12 శాతం పెరిగింది. అంతేగాక 2017లో జీఎస్టీ అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇవే అత్యధిక నెలవారీ నికర వసూళ్లు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జూలై వరకు నికర జీఎస్టీ పెరుగుతూ వస్తోంది. స్థూల జీఎస్టీ వసూళు కూడా గత ఏడాది జూలై కంటే 14 శాతం పెరిగాయి. నెలవారీ వసూళ్లలో పెరుగుదల వేగంగా నమోదవుతున్న రాష్ట్రాల్లో దక్షిణాదిలో ఆంధ్రప్రదేశ్ మొదటిస్థానంలో ఉండగా, దేశవ్యాప్తంగా మూడోస్థానంలో నిలిచింది. ఎస్‌జీఎసటీ వసూళ్లు 14.47 శాతం వృద్ధి చెందాయి. జూలైలో రూ.1,704 కోట్ల ఐజీఎస్టీ వచ్చింది. గత ఏడాది జూలైలో కంటే 10.69 శాతం పెరిగింది.

# 145 కిలోల గంజాయి స్వాధీనం




లక్కవరపుకోట ఆగస్టు 02 (సందేశం టైమ్స్): మండలంలోని గొల్జాం జంక్షన్ వద్ద సాయంత్రం నిర్వహించిన తనిఖీల్లో 145 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్టు సీఐ ఎల్.అప్పలనాయుడు తెలిపారు. ముందుగా అందిన సమాచా రం మేరకు ఎస్ఐ నవీన్‌పడాల్, సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించామని చెప్పారు. ఈ తనిఖీల్లో ఒక వాహనాన్ని పట్టుకుని, తనిఖీ చేయగా, 145 కిలోల గంజాయిని గుర్తించామని తెలిపారు. గంజాయిని స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఈ మేరకు కేరళకు చెందిన మహమ్మద్ షఫీ, ఒడిశాకు చె ందిన డుంబూలను అరెస్టు చేశామని ఎస్ఐ నవీన్‌పడాల్ తెలిపారు. వీరిని శనివారం కోర్టులో హాజరు పరుస్తామని చెప్పారు.




కుక్కునూరు,ఆగస్టు 02 (సందేశం టైమ్స్): ఏజె న్సీలోని కుక్కునూరు, వేలేరుపాడు మండలాలు నాణ్యమైన మిర్చి పంటకు ప్రసిద్ధి. ఇక్కడ పండే మిర్చి మార్కెట్‌లోకి వెళ్తే కనీసంగా రూ.500 నుంచి రూ.1000 అదనంగా వ్యాపారులు చెల్లిం చేవారు.మంచి దిగుబడి, ఆశాజనకంగా ధర, మిర్చి రైతాంగానికి లాభసాటిగా ఉండేది. నేడు పరిస్థితులు మారాయి. ఒకప్పుడుదాదాపుగా పదివేల ఎకరాలకు పైగా మిర్చిని సాగు చేసేవారు. ప్రకృతి వైపరీత్యాలు, వాతా వరణం అనుకూలించకపోవడం, పంటపై వైరస్ దాడులు, పెరిగిన పెట్టుబడి, గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోతున్నారు. దీంతో మిర్చిసాగు అంటేనే రైతులు వెనుకంజ వేస్తు న్నారు. ఈ ఏడాది రెండు మండ లాల్లో వెయ్యి ఎకరాలలోపే మిర్చిసాగు జరిగే పరిస్థితి. ప్రత్యామ్నాయంగా జామా యిల్, అరటి, మొక్క జొన్న పంటలపై దృష్టి పెడు తున్నారు.అప్పుల ఊబిలో..క్వింటా మిర్చి ధర 2020, 2021, 2022 సంవత్సరాల్లో రూ.15 వేలు నుంచి రూ.23 వేల వరకు పలకడంతో కొంత వరకు లాభార్జించారు. ఈ క్రమంలో అధికశాతం రైతులు మిర్చిసాగు వైపు ఆసక్తి చూపడంతో ఎకరం పొలం కౌలు రూ.20 వేల నుంచి రూ.50 వేల వరకు పెరిగింది. మరో వైపు పెట్టుబడులు పెరిగాయి. పంటపై నల్లి అనే వైరస్ దాడి, అతివృష్టి కారణంగా దిగుబడు లు తగ్గాయి. ఒకప్పుడు ఎకరానికి 30 క్వింటాళ్లు దిగుబడి రాగా గత రెండేళ్లుగా 20 క్వింటాళ్ల లోపే దిగుబడి వస్తోంది. దీనికి తోడు రెండేళ్లుగా ధర పతనమైంది. క్వింటా మిర్చి రూ.15 వేల నుంచి రూ.ఏడు వేలకు పడిపోయింది. కోత కూలీల ఖర్చు రాని పరిస్థితి నెలకొంది. గతేడాది 90 శాతం రైతులకు ఎకరానికి రూ.రెండు లక్షల కు పైగా నష్ట రావడంతో ఈ ఏడాది మిర్చి సాగుకు అమడదూరంలో ఉన్నారు.

# అనుమతి లేని ఫెర్టిలిటీ సెంటర్లపై చర్యలు

## ఐవీఎస్ సెంటర్ల తనిఖీకి ప్రత్యేక బృందాలు

## జిల్లాలో మాతా, శిశు మరణాలు



ఆగస్టు 02 (సందేశం టైమ్స్):జిల్లాలో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న ఫెర్టిలిటీ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ఐవీఎఫ్ సెంటర్లపై నిఘా పెట్టాలని, తనిఖీకి ప్రత్యేక టీమ్‌లను నియమించాలన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆయన మాతా, శిశు మరణాలు,వ్యాధి నిరోధక టీకాలు, మలేరియా, డెంగ్యూ తదితర అంశాలపై ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ఐవీఎఫ్ సెంటర్లలో అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా మాతా, శిశు మరణాలు చోటుచేసుకోకుండా చూడాలన్నారు. నూతన దంపతులు, గర్భిణులు, శిశువుల రిజిస్ట్రేషన్లు సక్రమంగా జరిగేలా చూసుకోవాలన్నారు. హైరిస్క్ కేసులను ముందుగా ఆస్పత్రులకు తరలించాలన్నారు. అవసరమైనచోట ఆశ వర్కర్లు, ఎన్ఎంలకు తగిన తర్ఫీదు ఇవ్వాలని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉన్న వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావుకు సూచించారు. అబార్షన్లు అధికంగా చేస్తున్న ఆస్పత్రులపై నిఘా పెట్టాలని, అందుకు గల కారణాలపై నివేదిక ఇవ్వాలన్నారు. శిశువులకు వ్యాక్సిన్లు సకాలంలో అందించాలన్నారు. మలేరియా, డెంగ్యూ, నివారణకు ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని, దోమల ఉత్పత్తి స్థావరాలను గుర్తించి నిర్వీర్యం చేయాలన్నారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, షాపింగ్‌మాల్స్‌లో మిల్క్ ఫీడింగ్ గదులను ఏర్పాటుచేయాలని ఆదేశించారు. అనంతరం ఎయిడ్స్‌పై జరిగిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల్లో అవగాహన కలిగించాలన్నారు. సమీక్ష సమావేశంలో కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి, ఐసీడీఎస్ పీడీ రామలక్ష్మి, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ టీచర్లతో సమానంగా పదోన్నతులు కల్పించాలి




రాయచోటిఆగస్టు 02 (సందేశం టైమ్స్): పాఠశాల విద్యాశాఖ అజమాయిషీ కింద ఉన్న పంచాయతీరాజ్, మున్సిపల్ స్కూళ్లను కూడా ప్రభుత్వ పరిధిలోకి తీసుకొని అందులో పనిచేస్తున్న టీచర్లకు ప్రభుత్వ టీచర్లతో స మానంగా అన్ని రకాల పోదోన్నతులు కల్పించాలని నోబుల్ టీచర్స్ అసోసియేషన (ఎనటీఏ) రాష్ట్ర అధ్యక్షుడు కొండూరు శ్రీనివాసరాజు ప్రభుత్వాన్ని కోరారు. ఆయన రాయచోటి పట్టణంలోని ఎన్టీఏ జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ 2020- 21లో ఎలాగైతే కొన్ని ఎయిడెడ్ సూళ్ల టీచర్లకు ప్రభుత్వ టీచర్ల హెూదా కల్పించారో అదేవిధంగా పంచాయతీరాజ్, మున్సిపల్ స్థానిక సంస్థల పాఠశాలలను కూడా ప్రభుత్వం స్వాధీనం చేసుకొని వారికి కూడా ప్రభుత్వ టీచర్ల హెూదా కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా పరిషత, మండల పరిషత, మున్సిపల్ పాఠశాలలకు కావాల్సిన భవనాలు, నిర్వహణా నిధులు, టీచర్ల పర్యవేక్షణతో పాటు టీచర్ల సర్వీసు మాటర్స్, నియమకాలు, పదోన్నతులు అంతా ప్రభుత్వ నిధులతోనే నుస్తున్నాయన్నారు. నాన టీచింగ్ స్టాఫ్‌తో సహా అందరికీ జీతాలు స్కూల్ ఎడ్యుకేషన నిధులతోనే వస్తున్నా యన్నారు. నోబుల్ టీచర్స్ అసోసియేషన నేతలు మడితాటి నరసింహారెడ్డి, శివభాస్కర్, వేణుగోపాల్, రెడ్డప్పరెడ్డి, మోహననాయక్, సుబ్బారెడ్డి, శివప్రసాద్, నాగరాజ, రెడ్డయ్య, రెడ్డెన్న, కులశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి




కల్లూరు, ఆగస్టు 02 (సందేశం టైమ్స్): స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని, ట్రూఅప్ చార్జీలను తగ్గించాలని పట్టణపౌర సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. అపార్ట్‌మెంట్స్, కాలనీ అసో సియేషన్ల ప్రతినిధులతో పట్టణపౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కర్నూలు విద్యుతశాఖ కార్యాలయం ముందు ధర్నా చేశారు. పట్టణపౌర సంక్షేమసంఘం నాయకుడు ఇరిగినేని పుల్లారెడ్డి మాట్లాడుతూ విద్యుతశాఖ ఏర్పాటు చేసిన మీటర్ల స్థానంలో ఆదానీ స్మార్ట్‌మీటర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏముందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అనంతరం టెక్నికల్ డీఈ ఓబులేసుకు వినపతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ అడల్ట్ ఎడ్యుకేషన డిప్యూటీ డైరెక్టర్ కృష్ణారెడ్డి, విశ్రాంత మార్కెటింగ్ పర్సనల్ డైరెక్టర్ వరప్రసాద్, ఫుడ్‌బ్యాంక్ అధ్యక్షుడు చంద్రశేఖర్, నాగరాజు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడులో భారీ అగ్ని ప్రమాదం



ప్రత్తిపాడు ఆగస్టు 02 (సందేశం టైమ్స్):ప్రత్తిపాడులో అర్ధరాత్రి భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో బాధిత కుటుంబాలు పూర్తిగా నిరాశ్రయులైన్నారు. కాకినాడ జిల్లా ప్రతిపాడు మండలం చిన్నశంకర్లపూడి గ్రామంలో ఎస్సీ పేటలో అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన గ్రామానికి చెందిన 1)పిరాటి అచ్చారావు 2) పీరాటి అప్పన్న 3) మానూరి మణెమ్మ 4) మానూరి రజియా మరి కొంతమందికి సంబంధించిన తాటాకు ఇల్లు మరియు పాకలు పూర్తిగా దగ్ధం అయ్యాయి. గ్యాస్ సిలిండర్లు పేలిపోవడంతో చుట్టుపక్కల గృహాల వాళ్ళు తీవ్ర భయాందోళనకు గురి అయ్యారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేసే సమయానికి పూర్తిగా ఇల్లు దహనం కావడంతో బాధితులు పూర్తి నిరాశరాయులుగా మిగిలిపోయారు.

# వర్సిటీలో 8 కోర్సుల తొలగింపు




ఏఎన్‌యు ఆగస్టు 02 (సందేశం టైమ్స్): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో గత ఐదేళ్లలో ప్రారంభించిన, ప్రారంభంకాని కోర్సుల్లో 8 కోర్సులను ఈ విద్యాసంవత్సరం (2025-26) నుంచి నిలిపివేస్తున్నట్లు రిజిస్ట్రార్ జి.సింహాచలం ఉత్తర్వులిచ్చారు. ఈ కోర్సులపై అధ్యయనం చేసిన కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా స్టాండింగ్ కౌన్సిల్, అకడమిక్ సెనేట్లో చర్చించిన అనంతరం వీసీ కె.గంగాధరరావు నిర్ణయం మేరకు కోర్సులను నిలిపివేస్తూ రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీ చేశారు.నిలిపేసిన కోర్సుల్లో 1. ఎంఏ ఫిల్మ్ అండ్ టివి, 2.ఎంఏ ఫొటోగ్రఫీ, 3.కూచిపూడి డాన్స్ మూడేళ్ల సర్టిఫికెట్ కోర్సు, 4. కూచిపూడి రెండేళ్ల డిప్లమా కోర్సు, 5.భరతనాట్యం మూడేళ్ల సర్టిఫికెట్ కోర్సు, 6. భరతనాట్యం రెండేళ్ల డిప్లమో కోర్సులు ఉన్నాయి. వీటితో పాటు ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నా వాటిని ప్రారంభించక పోవడంతో 1.స్టోరీ అండ్ స్క్రిప్ట్ రైటింగ్, సినిమాటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్, ప్రొడక్షన్, డాక్యుమెంటరీ, ఫిల్మ్ అప్రిసియేషన్‌లలో సర్టిఫికెట్ కోర్సులు. 2.ఫిల్మ్ మేకింగ్, ఫొటోగ్రఫీ, ఫిల్మ్ డైరెక్షన్ అండ్ యాక్టింగ్ డిప్లమో కోర్సులు నిలిపివేశారు. రేడియో కో-ఆర్డినేటర్‌గా జ్యోతిర్మయివర్సిటీలోని ఏఎన్‌యు రేడియో, రేడియో ప్రాజెక్ట్-2కు కో-ఆర్డినేటర్‌గా జర్నలిజం కో-ఆర్డినేటర్ డాక్టర్ కె. జ్యోతిర్మయి నియమితులయ్యారు. వర్సిటీలో ఈ విద్యా సంవత్సరం నుంచి క్వాంటం టెక్నాలజీపై మైనర్ కోర్సును ప్రారంభిస్తున్నారు. బి.టెక్, యం.టెక్, ఎంసిఏ విద్యార్థులకు ఈ కోర్సును ఉపయోగపడనుంది. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో క్వాంటం టెక్నాలజీ ల్యాబ్ ఏర్పాటుకు న్యూఢిల్లీలోని డిఎసి-ఎన్క్యూఎమ్ ప్రాజెక్ట్ మంజూరు చేసింది. ఈ పోగ్రాంకు కో-ఆర్డినేటర్గా వీసి వ్యవహరించనున్నారు.

# రిజిస్ట్రేషన్ కార్యాలయంలో తనిఖీ



-కాకినాడ ఆగస్టు 02 (సందేశం టైమ్స్): ప్రత్యేకాధికారి జి.వీరపాండ్యన్, జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, కమిషనర్ భావనతో కలిసి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఆటో మ్యూటేషన్, రెవెన్యూ వసూలు, రోజువారీ రిజిస్ట్రేషన్ సంఖ్య, రికార్డు రూము, రిజిస్ట్రేషన్ల పురోగతిపై ఆరా తీశారు. దస్త్రాలను పరిశీలించి, జిల్లా రిజిస్ట్రార్ జెఎన్‌యు.జయలక్ష్మిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కక్షిదారులతో మాట్లాడి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో మ్యూటేషన్ ప్రక్రియపై సామాన్య ప్రజలుకు విస్తత అవగాహన కల్పించాలన్నారు. ఈ ప్రక్రియను ప్రజలకు అర్థమయ్యే రీతిలో కరపత్రాలు, బ్రోచర్లు ముద్రించి రిజిస్టార్ కార్యాలయంలో అందుబాటులో ఉంచాలన్నారు.

# కాలేజీ చదువులకు 'మార్కాపురం' దూరం: ఎస్ఎఫ్ఐ




మార్కాపురం ఆగస్టు 02 (సందేశం టైమ్స్):ప్రస్తుతం డివిజన్ కేంద్రంగా ఉన్న 'మార్కాపురం' రేపోమాపో జిల్లా కేంద్రం కూడా అవుతుందంటున్నారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన మార్కాపురం పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలలు నేటికీ ఏర్పాటు కాకపోవడం శోచనీయ మని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బండి వీరాస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ మార్కాపురం మండల ప్లీనం కార్యక్రమానికి అజరు అధ్యక్షత వహించారు. ఈ వీరస్వామి మాట్లాడుతూ మార్కాపురం పూర్తిగా వెనకబడిన ప్రాంతమన్నారు. సాగునీరు, తాగునీరు అందుబాటులో లేదన్నారు. కనీసం పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ప్రభుత్వ పరంగా కాలేజీ చదువులు కూడా అందుబాటులో లేకపోవడం సిగ్గు చేటన్నారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల మంజూరు కావడం జరిగిందన్నారు. మెడికల్ కళాశాల నిర్మాణం సగం వరకు పూర్తయిందన్నారు. కూటమి ప్రభుత్వం అర్ధాంతరంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలను రద్దు చేయడం ఏమిటని ప్రశ్నించారు. వెనుకబాటులో ఉన్న ప్రాంతాన్ని అభివృద్ధి చేయాల్సిన పాలకులు పనికిమాలిన నిర్ణయాలు తీసుకోవడాన్ని ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు. ఈ ప్రాంతానికి సిఎం చంద్రబాబు గత మార్చి 8న మార్కాపురం వచ్చారని, గత నెల 4వ తేదీన డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ కూడా మార్కాపురం వచ్చారు. వారిద్దరూ ఈ ప్రాంత అభివృద్ధి గురించి, నిలిచిపోయిన ప్రభుత్వ మెడికల్ కళాశాల గురించి, ప్రభుత్వ కళాశాలల గురించి పల్లెత్తు మాట కూడా మాట్లాడకపోవడం దారుణ మన్నారు. ఇక్కడి విద్యార్థులు పదో తరగతితో ఎందరో చదువులకు స్వస్తి పలుకుతున్నారన్నారు. ప్రైవేట్ కళాశాలల్లో ఇంటర్, డిగ్రీ పూర్తి చేసేందుకు పేద విద్యార్థులు ఆర్థిక భారం మోయలేకున్నారన్నారు. ఈ ప్రాంతంలో ప్రభుత్వ పరంగా జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలను తక్షణమే మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణం తిరిగి చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు డి సోమయ్య మాట్లాడుతూ విద్యార్థులందరూ చదువుల్లోనూ, పోరాటాల్లోనూ చురుగ్గా పాల్గొనాలన్నారు. విద్యార్థులం దరూ హక్కుల కోసం, చదువు కోసం పోరాడాలని అన్నారు. 'చదువుతూ పోరాడు-చదువుకై పోరాడు' అనే నినాదంతో విద్యార్థులు ముందుకెళ్లాలన్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ మార్కాపురం మండల నూతన కమిటీ ఎన్నికైంది. నూతన కార్యదర్శిగా సుదీప్, అధ్యక్షులుగా నాగరాజు, ఉపాధ్యక్షులుగా సుభాకర్, గంగాంజి, ఆర్ శివరాజ్, సహాయ కార్యదర్శులుగా అజరు, నవీన్‌తో పాటు 13 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

# యువకుడిని రక్షించిన పోలీసులు



కొయ్యలగూడెం ఆగస్టు 02 (సందేశం టైమ్స్):తండ్రి మందలించాడని మనస్తాపానికి గురై ఇంట్లో నుంచి వెళ్లిపోయి ఆత్మహత్య చేసుకుంటానని చెప్పిన యువకుడిని పోలీసులు గుర్తించి కుటుంబసభ్యులకు అప్పగించారు. వివరాల ప్రకారం.. మండలంలోని పొంగుటూరు గ్రామానికి చెందిన కొండెపటి అన్వేష్ డబ్బులు వృధాగా ఖర్చు చేస్తున్నాడని అతని తండ్రి నరసయ్య గురువారం మధ్యాహ్నం మందలించాడు. దీంతో మనస్తాపానికి గురైన అన్వేష్ ఎవరికీ చెప్పకుండా ఇంట్లో నుంచి వెళ్లిపోయి ఫోన్ చేసి తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని చెప్పి ఫోన్ స్విచ్‌ఆఫ్ చేశాడు. దీంతో అన్వేష్ బంధువు నవీన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ చంద్రశేఖర్ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం (మొబైల్ ట్రాకింగ్, సీసీటీవీ విశ్లేషణ) సాయంతో అన్వేష్ నల్లజర్ల వద్ద ఉన్నట్లు గుర్తించారు. శుక్రవారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో పోలీసులు అన్వేష్‌ను సురక్షితంగా తీసుకొచ్చి కుటుంబసభ్యులకు అప్పగించారు. దీంతో కుటుంబసభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.



# వేధిస్తున్న యూరియా కొరత

## పోరుమామిళ్ల వ్యవసాయ డివిజనులో ఉన్న యూరియా బస్తాలు

## %పోరుమామిళ్ల వ్యవసాయ డివిజనులో రైతుల పాట్లు అధిక ధరలకు విక్రయిస్తున్నారంటూ ఆరోపణలు ఎమ్మార్పీకే ఇవ్వాలంటున్న అధికారులు

పోరుమామిళ్ల, ఆగస్టు 02 (సందేశం టైమ్స్):పోరుమా మిళ్ల వ్యవసాయ డివిజను పరిధిలోని పోరుమా మిళ్ల, కలసపాడు, కాశినాయన, బికోడూరు మండ లాల్లో యూరియా కొరత రైతన్నలను వేధిస్తోంది. దీంతో రైతులు యూరియా కోసం ఎగబడుతుం డడంతో ఎరువుల దుకాణాదారులు ఎమ్మార్పీ కంటే అధిక ధరలు వసూలు చేస్తున్నారని ఆగ్ర హం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయాధికారులు మాత్రం ఎమ్మార్పీకే యూరియా అమ్మకాలు జర పాలని లేదంటే చర్యలు తప్పవని హెచ్చరిస్తు న్నారు. ఖరీఫ్ సీజను ప్రారంభమై చాలా వరకు పంటలు సాగులో ఉండడంతో రైతులకు యూరి యా ఎక్కువగా అవసరం కావాల్సి వచ్చింది. పోరుమామిళ్ల వ్యవసాయ డివిజనులో 4వేల హెక్టార్లు సుమారు 10వేల ఎకరాలలో వివిధ రకాల పంటలు సాగయ్యాయి. ఈ పంటలకు దాదాపు 750 నుంచి వెయ్యి టన్నుల యూరియా అవసరం అవుతుంది. కాగా ప్రస్తుతం దాదాపు వంద టన్నులు మాత్రమే మంజూరయ్యాయి. అంతేకాక బి.కోడూరు, కాశినాయనలో ఎక్కువగా ఎరువుల దుకాణాలు లేకపోవడంతో మిగతా మండలాల వారు పోరుమామిళ్ల మీదే ఆధారపడి ఉన్నారు. బద్వేలు ఒంగోలు తదితర ప్రాంతాల నుంచి కూడా పోరుమామిళ్లకు ఎరువుల కొనుగో లుకు రైతులు వస్తుండడంతో యూరియాకు డి మాండ్ ఏర్పడింది. దీంతో బస్తా రూ.266.50 లకు అమ్మాల్సి ఉండగా రూ.400 డిమాండ్ చేస్తున్నార ని రైతులు ఆరోపిస్తున్నారు. పంటలు దక్కించు కోవాలంటే యూరియా అవసరమని, అందు కోసం ఎరువుల దుకాణాలకు వెళితే అధిక ధరలు డమాండ్ చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఎరవుల దుకాణ యజమానులు మాత్రం తమకు కంపెనీ వారు ఎరువులతో పాటు నానో యూరి యా కూడా అంటగడుతున్నారని బస్తా లిక్విడ్ రూ.300 చెల్లించాల్సి వస్తుందని, నానో యూరి యా తీసుకుంటేనే మిగిలిన యూరియా సరఫరా చేస్తామని హోల్‌సేల్ దుకాణ యజమానులు ఆల్టిమేటం జారీ చేయడంతో తప్పనిసరి స్థితిలో యరియాతో పాటు నానో యూరియా కూడా కొనుగోలుచేయల్సి వస్తుందన్నారు. ఎమ్మార్పీ కే యూరియా అమ్మకాలు జరిగితే తాము నష్టాల బారిన పడాల్సి వస్తుందని ఇలాగైతే వ్యాపారాలు మానుకోవాల్సి వస్తుందని వ్యాపారస్తులు వాపో తున్నారు.పోరుమామిళ్లలో కొన్ని ఎరువుల దుకాణాల్లో యూరియా అధిక ధరలకు విక్రయిస్తున్నారని రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

ఎమ్మార్పీకే యూరియాను విక్రయించాలి

ఎమ్మార్పీకే యూరియా విక్రయించాలని లేదంటే చర్యలు తప్పవని వ్యవసాయ సహాయ సంచాల కుడు మురళీర్‌రెడ్డి హెచ్చరించారు. ఏవో చంద్ర హాసరెడ్డితో కలిసి స్థానిక వ్యవసాయ కార్యాల యంలో యూరియా ఎరువుల దుకాణా యజమా నుతో సమావేశం నిర్వహించి ఖచ్చితంగా ఎమ్మా ర్పీకే యూరియా విక్రయించాలని ఆదేశించారు. ఎరువుల దుకాణాల్లో తమ సిబ్బందిని ఉ ంచి అమ్మకాలు జరిపారు. రైతు సేవా కేంద్రాల్లోనే యూరియా అందేస్తే ఎమ్మార్పీకే కొనుగోలు చేయవచ్చని రైతులు పేర్కొంటున్నారు.

# థియేటర్లలో బాణాసంచా కాలిస్తే కేసులు



హైదరాబాద్ ఆగస్టు 02 (సందేశం టైమ్స్): ఆర్టీసీ క్రాస్ రోడ్ సినిమా థియేటర్ల ఆవరణల్లో బాణాసంచా కాలిస్తే పోలీసు కేసులు పెడతామని మేనేజ్‌మెంట్లు హెచ్చరించాయి. ఈ మేరకు ఆయా థియేటర్‌ల ఆవరణల్లో వాల్‌పోస్టర్లు, బోర్డులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశాయి. గతేడాది డిసెంబర్ 4వ తేదీన రాత్రి ఓ సినిమా ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన దుస్సంఘటన నేపథ్యంలో ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని అన్ని సినిమా థియేటర్ల యాజమాన్యాలు జాగ్రత్తలు, చర్యలు తీసుకుంటున్నాయి.జూనియర్ ఎన్టీఆర్‌నటించిన దేవర సినిమా విడుదల సందర్భంగా అభిమానులు బాణాసంచా కాలుస్తుండగా ఎన్టీఆర్ భారీ కటౌట్ కాలి బూడిదైన విషయం విదితమే. కొత్త సినిమాలు, ప్రముఖ హీరోలు నటించిన సినిమాలు విడుదల సందర్భంగా ప్రీమియర్ షోల సమయాల్లో తప్పనిసరిగా టికెట్లు ఉన్న ప్రేక్షకులను మాత్రమే లోనికి అనుమతిస్తున్నారు.%ఈ మేరకు ఇటీవల ప్రముఖ హీరో పవన్‌కల్యాణ్ సినిమా హరిహరవీరమల్లు సినిమా ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్‌లో ఎలాంటి అర్భాటాలు లేకుండా బాణాసంచా కాల్చే సంఘటనలు జరగకుండా 80 మంది పోలీసులు బందోబస్తు చర్యలు తీసుకున్నారు. కాగా గురువారం విజయ్ దేవరకొండ నటించిన కింగ్‌డమ్ సినిమా విడుదల సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ మనుమడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కుమారుడు హిమాన్షురావు కల్వకుంట్ల తన స్నేహితులతో సినిమా చూడ్డానికి వచ్చారు. దీంతో ఎలాంటి ఆర్భాటం లేకుండా థియేటర్ మేనేజ్‌మెంట్ చర్యలు తీసుకుంది.

# అవగాహనతోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట..

- సిటీ అడిషనల్ సీపీ విశ్వప్రసాద్
- జూలైలో 289 సైబర్ మోసాలు
- 48 మంది అరెస్ట్..
- రూ.2.21 కోట్లు బాధితులకు రీఫండ్



హైదరాబాద్ ఆగస్టు 02 (సందేశం టైమ్స్): రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలకు అవగాహనతో అడ్డుకట్ట వేయవచ్చని హైదరాబాద్ అడిషనల్ సీపీ విశ్వప్రసాద్ తెలిపారు. సైబర్ నేరాలపై వెంటనే స్పందించడంతోపాటు, బాధితుల డబ్బును రికవరీ చేస్తున్నామన్నారు. బషీర్‌బాగ్ సైబర్ క్రైం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అడిషల్ సీపీ విశ్వప్రసాద్, డీసీపీ కవిత మాట్లాడుతూ జూలై నెలలో నమోదైన సైబర్ నేరాల నివేదికను వెల్లడించారు.నగర కమిషనరేట్ పరిధిలో ఎన్‌సీఆర్‌పీ ద్వారా 301 ఫిర్యాదులు రాగా, వాటిలో 289 ఫిర్యాదులపై కేసులు నమోదు చేశామని తెలిపారు. ఈ కేసుల విచారణలో భాగంగా ఏడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దేశంలో వివిధ ప్రాంతాల్లో దాగిఉన్న 48మంది సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేసినట్లు వివరించారు. ఈ నిందితులపై దేశ వ్యాప్తంగా 415 కేసులు నమోదయ్యాయని, వాటిలో 78 కేసులు తెలంగాణలో ఉన్నాయన్నారు.%నిందితుల నుంచి 89 మొబైల్స్, 56 చెక్‌బుక్‌లు, 94 డెబిట్ కార్డులు, 3 లాప్‌టాపులు, 12 స్టాంపులు, 25 సిమ్‌కార్డులు, 39 బ్యాంకు పాస్‌బుక్‌లు, 2 ట్యాబ్‌లతోపాటు రూ. లక్ష నగదును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కస్టమర్ కేర్, ఇన్‌వెస్టమెంట్, క్రెడిట్‌కార్డు, ట్రేడింగ్, ఆన్‌లైన్, డిజిటల్ అరెస్ట్, సోషల్ మీడియా, ఇన్సూరెన్స్ పాలసీ, జాబ్, లోన్‌ఫ్రాడ్, ఓటీపీ వంటి 32 కేసులకు సంబంధించి రూ.2.21,70,130 నగదు ఫ్రీజ్ చేసి బాధితులకు అప్పగించామని తెలిపారు.

# ఆశ పెట్టి.. ఆచూకీ లేకుండా పోయాడు

ఆగస్టు 02 (సందేశం టైమ్స్): జిల్లా కేంద్రంలో ఘరానా మోసం వెలుగు చూసింది. ముందస్తు ఆర్డర్స్? ఇచ్చిన వారికి 40 శాతం డిస్కౌంట్ అంటూ అడ్వాన్స్ వసూలు చేసి బోర్డు తిప్పేసారు ఓ ట్రేడర్స్ షాపు యజమాని. నిజాంసాగర్? మెయిన్ రోడ్డు పక్కన నూతనంగా తిరుమల ట్రేడర్స్ అనే షాపు ఏర్పాటైంది. కొత్తగా పెట్టిన షాపు కావడంతో యజమాని లేనిపోని మాయమాటలు చెప్తూ.. విస్తృత స్థాయిలో ప్రచారం చేశారు. ఫర్నిచర్, ఫ్రిజ్, వాషింగ్ మిషన్? వంటి వాటికి 40 శాతం డిస్కౌంట్? ఆఫర్ అంటూ నమ్మబలికాడు. దీంతో యజమాని మాటలకు మోసం పోయిన అనేకమంది ముందస్తుగా డబ్బులు చెల్లించి అర్డర్ చేసుకున్నారు.కాగా, కొన్ని రోజులకు ట్రేడర్స్ వారు స్టాక్ డెలివరీ చేస్తామన్న తేదీ దగ్గర పడింది. అయిన ఆర్డర్ ఇంటికి రాకపోవడంతో షాప్ యజమానికి ఫోన్ చేశారు బాధితులు. ఫోన్ స్వీచ్‌ఆఫ్ రావడంతో బాధితులు షాపు దగ్గరకు పరుగులు తీశారు. తీర షాపు దగ్గరకు




వెళ్లీ చూడగా.. షాపు క్లోజ్ ఉండటం చూసి తలలు పట్టుకున్నారు. వారం రోజులు గడిచిన షాపు తీయకపోవడంతో మోసపోయామని గ్రహించిన బాధితులు జిల్లా పోలీసులను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# మాడిపోయిన కిచిడి.. గొడ్డుకారం..
# తల్లడిల్లుతున్న విద్యార్థులు



మహబూబాబాద్ఆగస్టు 02 (సందేశం టైమ్స్): గురుకుల పాఠశాలల్లో అత్యంత దయనీయ పరిస్థితులు వెలుగు చూస్తున్నాయి. తినడానికి సరిగ్గా తిండి కూడా లేదు. పౌష్టికాహారం అందించాల్సింది పోయి మాడిపోయిన అన్నం, గొడ్డుకారం పెట్టి అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. పిల్లల అనారోగ్యానికి కారణమవుతున్నారు. %పట్టణ కేంద్రంలోని గిరిజన గురుకుల కాలేజీని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ శనివారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జూనియర్ కళాశాల వంట గదులను, విద్యార్థుల బ్రేక్‌ఫాస్ట్‌ను ఆవె పరిశీలించారు. మాడిపోయిన కిచిడి, గొడ్డుకారంతో విద్యార్థులకు అల్పాహారం పెట్టడంపై ఆర్‌సీవో రత్నకుమారిపై సత్యవతి రాథోడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన మెనూ పాటిస్తూ వసతి సౌకర్యాలు కల్పించాలని మాజీ మంత్రి ఆదేశించారు.

# నకిలీ విత్తనాలు అమ్మిన యాజమన్యంపై చర్యలు తీసుకోవాలి

మహబూబాబాద్ రూరల్,ఆగస్టు 02 (సందేశం టైమ్స్): రైతులకు నకిలీ విత్తనాలు అమ్మిన షాప్ యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం పెనుగొండ గ్రామ శివారు చెరువుముంద తండావాసులు డిమాండ్ చేశారు. మహబూబాబాద్ పట్టణంలోని ఎస్వీ అగ్రిమాల్ ఫెస్టిసైడ్ దుకాణం ఎదుట రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. నెల రోజులు క్రితం పట్టణంలోని ఎస్వీ అగ్రిమాల్ షాప్‌లో యశస్విని, మైక్రో, బీ 22 మిరప విత్తనాలను 10 మంది రైతులను కలిసి కొనుగోలు చేశామన్నారు.నారు పోసిన తర్వాత నాలుగు రోజులకే మొలకలు రావాలని, పది రోజులైన రాక పోవడంతో షాప్ యజమానిని దగ్గరకు వెళ్లి అడిగినట్లు తెలిపారు. విత్తనాల ఏజెంట్ వచ్చి చూస్తాడని చెప్పారని, ఆయన చూసి 20రోజులు తర్వాత



మొలకలు వస్తాయని చెప్పారని, 25 రోజులు చూసినా మొలకలు రాలేదని వాపోయారు. ఈ రోజు వచ్చి షాప్ యజమానిని అడిగితే ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నట్లు చెప్పారు. ఒక్కో రైతు సుమారుగా రూ.30వేల నుంచి రూ.40 వేలు ఖర్చు చేసి విత్తనాలు కొంటే కంపెనీ వారిని అడిగాలని దాట వేసే మాటలు మాట్లాడుతున్నారని, దుకాణ యజమానిపై వెంటనే చట్ట ప్రకారం చర్యలు తీసుకొని షాప్ సీజ్ చేయాలని రైతులు డిమాండ్ చేశారు.

# చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

ఆళ్లపల్లి,ఆగస్టు 02 (సందేశం టైమ్స్):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండల పరిధి అనంతోగు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న చెక్ డ్యాం వద్ద చేపల వేటకు వెళ్లి ఓ వ్యక్తి మృతి చెందాడు. స్థానిక ఎస్ఐ సోమేశ్వర్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గుండాల మండలం, మామకన్ను గ్రామానికి చెందిన కల్తీ ప్రవీణ్ ప్రకాశ్ చేపల వేటకు వెళ్లాడు. చెక్ డ్యాంలో ఉన్న నీళ్లలో వలవేసి, వల తీయడానికి నీళ్లలో దూకాడు. ఆ చేపల వలె తనకు యమపాశమై చుట్టుకుని మృతి చెందాడు. ప్రకాశ్‌కు భార్య, కుమారుడు ఉన్నారు.



# ఉపాధ్యాయుల కొరతను పరిష్కరించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు రాస్తారోకో



మక్తల్ :ఆగస్టు 02 (సందేశం టైమ్స్): మండలంలోని ఖానాపూరం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను తీర్చాలని కోరుతూ విద్యార్థులు రాస్తారోకోను నిర్వహించారు. అనుగొండ రోడ్డుపై విద్యార్థులు రాస్తారోకో చేయడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. %పాఠశాలలో 160 మంది విద్యార్థులకు ముగ్గురు టీచర్లు ఉండగా వీరిలో ఒకరు ఉన్నత విద్యకోసం సెలవు పై, మరొకరు అనారోగ్య సమస్యతో డిప్యూటేషన్‌పై ఇతర జిల్లాకు వెళ్లడంతో ఒక్కరే పనిచేస్తున్నారు. మరో ఇద్దరిని డిప్యూటేషన్‌పై పాఠశాలకు పంపినప్పటికీ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సరిపోవడం లేదంటూ మంది విద్యార్థులు, తల్లిదండ్రులు రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు.ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలవపేతం చేస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీలు ఇవ్వడమే కాని ఉపాధ్యాయులను నియమించడంలో ఘోరంగా విఫలం చెందారని ఆరోపించారు. 160 మంది విద్యార్థులకు 5గురు ఉపాధ్యాయులు, ఒక ప్రధానోపాధ్యాయుడు ఉండాల్సి ఉండగా కేవలం ముగ్గురితోనే సరిపుచ్చుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కర్ని క్లస్టర్ హెడ్మాస్టర్ వెంకటయ్య గౌడ్ రాస్తారోకో వద్దకు చేరుకుని తల్లిదండ్రులకు నచ్చజెప్పడంతో రాస్తారోకోను విరమించారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ కిరణ్‌కుమార్ గౌడ్



కులకచర్ల, ఆగస్టు 02 (సందేశం టైమ్స్):సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కులకచర్ల మండల వైద్యాధికారి డాక్టర్ కిరణ్‌కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఫీవర్ సర్వే, లార్వ సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ఉన్నందున ప్రజలు సీజనల్ వ్యాధుల గురించి అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గ్రామాల్లో ఫీవర్ సర్వే, లార్వ సర్వేను ఆశాకార్యకర్తలు, ఏఎన్ఎంలు, హెల్త్‌అసిస్టెంట్లు ఇంటింటికి తిరిగి నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రతి రోజు 25 నుండి 50 ఇండ్లు తిరిగి సర్వే చేస్తున్నారని, డెంగ్యూ, టైఫాయిడ్ వ్యాధులు భారిన పడకుండా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసేందుకు సర్వే చేస్తున్నట్లు తెలిపారు.




# క్రీడావార్తలు




## ధనశ్రీపై చాహల్ సంచలన వ్యాఖ్యలు.. విడాకులపై తొలిసారి స్పందన




%భారత క్రికెట్ టీమ్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ తన మాజీ భార్య, కొరియోగ్రాఫర్ ధనశ్రీ వర్మ()తో సంబంధం గురించి ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో మొదటిసారి ఓపెన్‌గా మాట్లాడాడు. ఈ జంట మార్చి 2025లో ముంబై ఫ్యామిలీ కోర్టు నుంచి విడాకులు పొందారు. 2020 డిసెంబర్‌లో వీరిద్దరూ పెళ్లి చేసుకున్నారు. కానీ 2022 జూన్‌లోనే విడిపోయారు.చాహల్ ఓ యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ తాను ధనశ్రీతో చాలా కాలంగా మాట్లాడలేదని, టెక్స్ట్ చేయలేదని చెప్పాడు. 2024 టీ20 వరల్డ్ కప్ తర్వాత వీరి మధ్య సంభాషణలు కేవలం అధికారికమైనవి మాత్రమే అయ్యాయట. చాలా రోజుల తర్వాత ఆమెను వీడియో కాల్‌లో చూసినట్లు తెలిపాడు. అది కూడా లాయర్లు మాట్లాడే సమయంలో.ఆ తర్వాత ఎలాంటి మెసేజ్ లేదా కాల్ లేదన్నాడు. విడాకులకు ముందు ఆరు ఏడు నెలలు మేం మాట్లాడుకోలేదు. చాలా ముఖ్యమైన విషయం ఉంటేనే మాట్లాడేవాళ్లం, లేకపోతే ఏమీ లేదు. టీ20 వరల్డ్ కప్ తర్వాత నుంచి అది పూర్తిగా మారిపోయిందని చాహల్ వెల్లడించాడు.విడాకుల గురించి ఎవరు మొదట మాట్లాడారని అడిగితే, చాహల్ ఇలా అన్నాడు. కొన్నిసార్లు ఆమె దాని గురించి మాట్లాడేది. కొన్నిసార్లు నేను. ఒక రోజు ఇద్దరం కలిసి ఆ నిర్ణయం తీసుకున్నాం. సంబంధాన్ని కాపాడుకునే అవకాశం ఉందా అని అడిగితే, లేదు, మేం చాలా ప్రయత్నించాం. నేను నా వంతు పూర్తిగా చేశానని చాహల్ చెప్పాడు. ఈ దశలో చాహల్ తన మానసిక ఆరోగ్య సమస్యల గురించి కూడా ఓపెన్‌గా మాట్లాడాడు. తనపై ఎన్నో పుకార్లు వచ్చినా, తాను ధనశ్రీని ఎప్పుడూ మోసం చేయలేదని స్పష్టం చేశాడు. నేను ఎప్పుడూ ఆమెను చీట్ చేయలేదన్నాడు. అలాంటి పుకార్లు ఎన్ని వచ్చినా అవి నిజం కాదని చాహల్ స్పష్టం చేశాడు.వీరిద్దరూ విడిపోవడం గురించి మొదట ప్రపంచానికి చెప్పకుండా రహస్యంగా ఉంచారు. కానీ, దాన్ని బయటకు చెప్పకూడదని నిర్ణయించుకున్నారు. ఒకవేళ విడాకులు ఆగిపోతే, పరిస్థితి వేరేలా ఉండేది కదా. అందుకే, అంతా ఖరారు అయ్యే వరకు ఏమీ చెప్పకూడదని, సోషల్ మీడియాలో సాధారణ జంటలా కనిపిద్దామని అనుకున్నామని చాహల్ వివరించాడు.విడాకులు చాహల్ అభిమానులకు షాక్ ఇచ్చాయి. ఒకప్పుడు సోషల్ మీడియాలో అందమైన జంటగా కనిపించిన వీరు, ఇప్పుడు విడిపోవడం చాలా మందిని ఆలోచనలో పడేసింది.

## 3 రోజుల్లోనే ముగించారు



బులవాయో: జింబాబ్వేతో తొలి టెస్ట్‌ను మూడు రోజుల్లోనే ముగించేసిన న్యూజిలాండ్ 9 వికెట్లతో ఘన విజయం అందుకుంది. రెండు టెస్ట్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచింది. 8 పరుగుల లక్ష్యాన్ని కివీస్ ఒక వికెట్ కోల్పోయి ఛేదించింది. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 31/2తో శుక్రవారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన జింబాబ్వే 165 రన్స్‌కు ఆలౌటైంది. తొలి ఇన్నింగ్స్‌లో జింబాబ్వే 149, కివీస్ 307 పరుగులు చేశాయి.

## పేసర్ వోక్స్ అవుట్



లండన్: భారత్‌తో జరుగుతున్న ఐదో టెస్టుకు ఇంగ్లండ్ పేసర్ క్రిస్ వోక్స్ గాయంతో దూరమయ్యాడు. తొలి రోజు లాంగ్ ఆఫ్‌లో ఫీల్డింగ్ చేస్తున్న వోక్స్… కరుణ్ నాయర్ కొట్టిన బంతిని ఆపే ప్రయత్నంలో డైవ్ చేశాడు. అయితే ఈ క్రమంలో తన శరీర బరువంతా ఎడమ భుజంపై పడడంతో గాయమైంది. స్కానింగ్‌లో భుజం ఎముక స్థానభ్రంశం అయినట్టు తేలింది. దీంతో ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో అతడు బ్యాటింగ్‌కూ దూరమయ్యాడు. బౌలింగ్‌లోనూ జట్టుకు టంగ్, ఒవర్టన్, అట్కిన్సన్‌లపైనే ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## పసిడి పోరుకు భారత రెజ్లర్



న్యూఢిల్లీ: సుదీర్ఘకాలం తర్వాత భారత పురుషుల ఫుట్‌బాల్ జట్టు ప్రధాన కోచ్‌గా మన దేశానికే చెందిన వ్యక్తి నియమితుడయ్యాడు. 48 ఏళ్ల ఖాలిద్ జమీల్‌ను కోచ్‌గా ఎంపిక చేసినట్టు భారత ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఐఎఫ్‌ఎఫ్) శుక్రవారం వెల్లడించింది. స్టీఫెన్ కాన్‌స్టాంటిన్ (ఇంగ్లండ్), స్టెఫాన్ తర్కోవిచ్ (స్లొవేకియా)లను వెనక్కినెట్టి జమీల్ ఈ పదవి దక్కించుకున్నాడు. స్పెయిన్‌కు చెందిన మార్వెజ్ రాజీనామా చేయడంతో ఫుట్‌బాల్ కోచ్ పదవి ఖాళీ అయ్యింది. కువైట్‌లో జన్మించిన జమీల్ గల్ఫ్ యుద్ధం (1990–91) సమయంలో కుటుంబంతో ముంబై వచ్చి స్థిరపడ్డాడు. దిగ్గజ ఫుట్‌బాలర్ బైచుంగ్ భూటియా సమకాలికుడైన జమీల్ 1997లో బంగ్లాదేశ్‌పై శాఫ్ కప్ మ్యాచ్ ద్వారా జాతీయ జట్టుకు అరంగేట్రం చేశాడు.

అండర్–17 ప్రపంచ చాంపియన్‌షిప్

ఏథెన్స్ (గ్రీస్): భారత యువ రెజ్లర్ ల్యాకీ అండర్–17 ప్రపంచ రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో ఫైనల్ చేరాడు. 110 కిలోల విభాగం సెమీఫైనల్లో ల్యాకీ 15–7తో అమీర్‌హుస్సేన్ (ఇరాన్)ను చిత్తుచేసి పసిడి పోరులో ప్రవేశించాడు.

## ఇంగ్లండ్ చివరి టెస్ట్.. సిరీస్ సమం చేసే ఛాన్స్ ఉందా




ఓవల్‌లో జరుగుతున్న భారత్–ఇంగ్లండ్ ఐదో, చివరి టెస్ట్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా కొనసాగుతోంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్ 2–2తో సమం చేయాలని టీమ్ ఇండియా గట్టి పట్టుదలతో ఉంది. మొదటి రెండు రోజుల ఆటను చూస్తే, మన జట్టు ఆటగాళ్లు ఎంత ఫైర్‌గా ఆడుతున్నారో అర్థమవుతుంది.మొదటి ఇన్నింగ్స్‌లో భారత జట్టు 224 పరుగులకు ఆలౌట్ అయ్యింది. స్కోరు కాస్త తక్కువే అనిపించినా, మన బౌలర్లు దాన్ని సరిదిద్దే ప్రయత్నం చేశారు. ఇంగ్లండ్ జట్టును 247 పరుగులకే కట్టడి చేసి, కేవలం 23 పరుగుల లీడ్ మాత్రమే ఇచ్చారు. ఈ బౌలింగ్ ప్రదర్శన చూస్తే, మన బౌలర్లు ఎంత గట్టిగా పోరాడారో తెలుస్తుంది. జస్ప్రీత్ బుమ్రా, అశ్విన్ వంటి వాళ్లు బంతితో మాయాజాలం చేశారు. ఇంగ్లండ్‌కు భారీ లీడ్ రాకుండా అడ్డుకున్నారు.రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ తన రెండో ఇన్నింగ్స్‌లో 2 వికెట్లు కోల్పోయి 75 పరుగులు చేసింది. యశస్వి జైస్వాల్ అద్భుతంగా ఆడుతున్నాడు. 49 బంతుల్లో 51 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు. జైస్వాల్ ఇలాగే క్రీజులో నిలదొక్కుకుంటే, మూడో రోజు మొదటి గంటన్నరలో మన స్థానం మరింత బలపడుతుంది. అతనితో పాటు క్రీజులో ఉన్న ఆకాశ్ దీప్ కూడా మంచి టచ్‌లో కనిపిస్తున్నాడు. ఈ ఇద్దరూ కలిసి ఇంగ్లండ్ బౌలర్లను ఎదుర్కొని, మన లీడ్‌ను పెంచే అవకాశం ఉంది.మూడో రోజు కీలకంఈ నేపథ్యంలో మూడో రోజు ఆట కీలకం కానుంది. జైస్వాల్ సహా ఇతర యువ ఆటగాళ్లు ఇంకా ఆడితే, మనం 200–250 పరుగుల లీడ్ సెట్ చేయొచ్చు. ఇది ఇంగ్లండ్‌పై ఒత్తిడిని పెంచుతుంది. మన బౌలర్లు ఇప్పటికే ఫామ్‌లో ఉన్నారు కాబట్టి, ఆ లీడ్‌ను కాపాడుకుని గెలుపు కోసం పోరాడవచ్చు. కానీ, ఇంగ్లండ్ బౌలర్లు కూడా జేమ్స్ ఆండర్సన్, బెన్ స్టోక్స్ లాంటి వాళ్లతో గట్టిగా ఉన్నారు.వాళ్లు ఒక్కసారి రెచ్చిపోతే ఇబ్బంది తప్పదు. కాబట్టి మన బ్యాటర్లు కాస్త జాగ్రత్తగా ఆడాలి. ఈ క్రమంలో భారత అభిమానులంతా టీమ్ ఇండియా సిరీస్‌ను సమం చేస్తుందా లేదా అని ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. కానీ టెస్ట్ క్రికెట్‌లో ఏదైనా జరగొచ్చు.

## జట్టు నుంచి బుమ్రా విడుదల ప్రకటించిన బీసీసీఐ

లండన్/న్యూఢిల్లీ: పేస్ దళపతి జస్ప్రీత్ బుమ్రాను జాతీయ జట్టునుంచి విడుదలజేశారు. ముందు ప్రకటించినట్టుగా ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో మూడు మ్యాచ్‌లను బుమ్రా ఆడేయడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు బీసీసీఐ శుక్రవారం వెల్లడించింది. ఈ నేపథ్యంలో బుమ్రా ఆడే తదుపరి అంతర్జాతీయ సిరీస్ ఏదనే చర్చ మొదలైంది. 31 ఏళ్ల బుమ్రా ఇంగ్లండ్‌తో 3 టెస్ట్‌ల్లో 119.4 ఓవర్లు వేసి 14 వికెట్లు సాధించాడు. 'సిరీస్‌లో ఐదో టెస్ట్‌కు జట్టు నుంచి బుమ్రాను విడుదలజేశాం' అని బీసీసీఐ ఆ ప్రకటనలో తెలిపింది. సిరీస్‌లో ఒకటి, మూడవ టెస్ట్‌లలో బుమ్రా ఐదేసి వికెట్లు తీశాడు.

## ఇక.. బ్యాటర్లదే భారం



లండన్: భారత్–ఇంగ్లండ్ జట్ల మధ్య జరుగుతున్న ఆఖరి టెస్టు సైతం రసవత్తరంగా సాగుతోంది. బౌలర్లు హవా చూపిన రెండో రోజు ఆటలో ఏకంగా 15 వికెట్లు నేలకూలడం విశేషం. మరోవైపు ఇంగ్లండ్ బాజ్‌బాల్ ఆటకు భారత పేసర్లు ప్రసిద్ధ్ క్రిష్ణ (4/62), సిరాజ్ (4/86) ముకుతాడు వేయగా.. వారికి దక్కిన ఆధిక్యం కేవలం 23 పరుగులు మాత్రమే. ఇక చివరి సెషన్‌లో భారత్ రెండో ఇన్నింగ్స్ ఆరంభించగా, ఓపెనర్ యశస్వి జైస్వాల్ (51 బ్యాటింగ్) ఎదురుదాడికి దిగాడు. దీంతో శుక్రవారం వెలుతురులేమితో ఆట ముగిసే సమయానికి 18 ఓవర్లలో 75/2 స్కోరుతో నిలిచింది. ప్రస్తుతం 52 పరుగుల ఆధిక్యంలో ఉన్న భారత్‌కు మూడో రోజు ఆట అత్యంత కీలకం కానుంది. తొలి సెషన్‌లో ఇంగ్లండ్ పేసర్లను దీటుగా ఎదుర్కోవడంపైనే భారీ ఆధిక్యం ఆధారపడి ఉంటుంది. అంతకుముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 224 పరుగులు చేయగా కరుణ్ నాయర్ (57), సుందర్ (26) రాణించారు. అట్కిన్సన్‌కు 5, టంగ్‌కు 3 వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 247 పరుగులు చేసింది. క్రాలే (64), బ్రూక్ (53), డకెట్ (43) ఆకట్టుకున్నారు.

%ఓపెనర్ల దంచుడు: భారత బ్యాటర్లు తడబడిన చోట ఇంగ్లండ్ ఓపెనర్లు క్రాలే, డకెట్ బ్యాట్లు ఝుళిపించారు. ప్రతీ బౌలర్‌ను బాదేస్తూ ఈ సెషన్‌లో ఆడిన 16 ఓవర్లలోనే 109 పరుగులు సాధించారు. ఈ జోడీ ధాటికి పేసర్లు ఆకాశ్, సిరాజ్, ప్రసిద్ధ్ బౌండరీల రూపంలో ధారాళంగా పరుగులిచ్చుకున్నారు. ముఖ్యంగా డకెట్ టీ20 శైలిలో చెలరేగడంతో తొలి ఏడు ఓవర్లలోనే జట్టు 51 పరుగులతో నిలిచింది. చివరికి ఆకాశ్ ఓవర్‌లో రివర్స్ స్కూప్‌నకు యత్నించి కీపర్ జురెల్‌కు క్యాచ్ ఇచ్చాడు. కానీ అప్పటికే తొలి వికెట్‌కు 77 బంతుల్లోనే 92 పరుగులు జత చేరాయి. ఆ తర్వాత లంచ్‌కు ముందు క్రాలే ఓ ఫోర్‌తో 42 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తి చేశాడు.

వికెట్ల వేట: రెండో సెషన్‌లో భారత పేసర్లు ఒక్కసారిగా జూలు విదిల్చారు. ముఖ్యంగా సిరాజ్, ప్రసిద్ధ్ చక్కటి లైన్ అండ్ లెంగ్త్‌తో బంతులు వేసి ఆరు వికెట్లను పడగొట్టారు. జోరు మీదున్న క్రాలేను ఆరంభంలోనే ప్రసిద్ధ్ దెబ్బతీశాడు. అనంతరం పోప్‌నకు రూట్ జత కలవడంతో ఇక బౌలర్లకు కష్టాలు తప్పవనిపించింది. కానీ కెప్టెన్ గిల్ బంతిని సిరాజ్‌కు ఇవ్వగా తను ఏకబిగిన ఏడు ఓవర్లపాటు బౌలింగ్ చేసి వికెట్ల వేట సాగించాడు. కట్టుదిట్టమైన బంతులతో ఇంగ్లండ్ బ్యాటర్లను ఉక్కిరిబిక్కిరి చేశాడు. ఈక్రమంలో ముందుగా అతడు పోప్ (22), రూట్ (29), బెథెల్ (6)లను ఎల్బీగా పెవిలియన్‌కు చేర్చాడు. ఆ తర్వాత ప్రసిద్ధ్ 43వ ఓవర్‌లో స్మిత్ (8), ఒవర్టన్ (0)లను అవుట్ చేశాడు. ఈ దెబ్బకు టీ బ్రేక్ సమయానికి ఇంగ్లండ్ 215/7 స్కోరుతో ఉంది.

# బిజినెస్



## ఐడీబీఐ బ్యాంక్‌లో వాటాల విక్రయానికి అక్టోబరులో ఆర్థిక బిడ్స్

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగంలోని ఐడీబీఐ బ్యాంక్‌లో వ్యూహాత్మక వాటాల విక్రయాన్ని త్వరితగతిన పూర్తి చేయటానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. బ్యాంక్‌లో వాటాల విక్రయానికి సంబంధించి ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తృతీయ త్రైమాసికం (అక్టోబరు-డిసెంబరు)లో ఆర్థిక (ఫైనాన్షియల్) బిడ్స్‌ను ఆహ్వానించనున్నట్లు డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్‌మెంట్ (దీపమ్) కార్యదర్శి అరుణిష్ చావ్లా వెల్లడించారు. విజయవంతమైన బిడ్డర్‌ను వచ్చే ఏడాది మార్చిలో ప్రకటించే అవకాశం ఉందన్నారు.

## బంగారం, వెండి ధరలు మళ్లీ తగ్గాయోచ్.. ఎంతకు చేరాయంటే

బంగారం, వెండి ప్రియులకు మళ్లీ గుడ్ న్యూస్ వచ్చేసింది. ఈ నేపథ్యంలో నేడు (ఆగస్టు 2, 2025న) గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం ఉదయం నాటికి బంగారం, వెండి ధరలు మళ్లీ తగ్గుముఖం పట్టాయి. దీంతో 24 క్యారెట్ బంగారం ధర 10 గ్రాములకు రూ.210 తగ్గి రూ.99,810 స్థాయికి చేరగా, 22 క్యారెట్ బంగారం ధర 10 గ్రాములకు రూ.91,490కి చేరుకుంది. అదే విధంగా, వెండి ధర కిలోకు రూ.2,000 తగ్గి రూ.1,12,900కి చేరింది. ఈ ధరల తగ్గుదల దేశవ్యాప్తంగా వివిధ నగరాల్లో కనిపిస్తోంది.




## మార్కెట్లకు ట్రంప్ పోటు



ముంబై: ట్రంప్ సుంకాల పోటుతో భారత స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా రెండో రోజూ భారీగా నష్టపోయాయి. శుక్రవారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్ ఒక దశలో 690 పాయింట్లు పతనమై 80,500 దిగువ స్థాయికి జారుకుంది. చివర్లో కాస్త కోలుకున్న సూచీ 585.67 పాయింట్ల నష్టంతో 80,599.91 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 203 పాయింట్లు కోల్పోయి 24,565.35 వద్ద ముగిసింది. ఈక్విటీ వర్గాల సంపదగా భావించే బీఎస్ఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ ఒక్క రోజులోనే రూ.5 లక్షల కోట్లకు పైగా తరిగిపోయి రూ.444.52 లక్షల కోట్లకు జారుకుంది. గురువారం ట్రేడింగ్‌లోనూ సెన్సెక్స్ 296 పాయింట్లు, నిఫ్టీ 86 పాయింట్లకు పైగా కోల్పోయాయి. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 23 నష్టపోగా.. సన్‌ఫార్మా 4.49% క్షీణించి సూచీ టాప్ లూజర్‌గా మిగిలింది. ఫారెక్స్ ట్రేడింగ్‌లో డాలర్‌తో రూపాయి మారకం విలువ ఏకంగా 47 పైసలు పెరిగి రూ.87.18 వద్ద ముగిసింది. భారత్‌పై 25 శాతం సహా ప్రపంచ దేశాలపై ట్రంప్ విధించిన సుంకాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వచ్చాయి. ఈ పరిణామం తమ ఎగుమతి వాణిజ్యంపై ప్రభావం చూపనుందన్న ఆందోళనలతో గ్లోబల్ మార్కెట్లతో పాటు దలాల్ స్ట్రీట్ ఇన్వెస్టర్లూ పెద్దఎత్తున అమ్మకాలకు పాల్పడ్డారు. ముఖ్యంగా ఫార్మా, మెటల్, ఐటీ రంగ షేర్లు అధిక ఒత్తిడికి లోనయ్యాయి. మన మార్కెట్ నుంచి విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఎఫ్ఐఐ) పెట్టుబడులను వెనక్కి తీసుకుంటుండటం, అంతర్జాతీయంగా డాలర్ బలోపేతం, కంపెనీల జూన్ త్రైమాసిక ఆర్థిక ఫలితాలు అంత ఆశాజనకంగా లేకపోవడం, టెక్నికల్ చార్టుల్లో సూచీలు కీలక మద్దతు స్థాయిలను కోల్పోవడం ట్రేడింగ్ సెంటిమెంట్‌ను మరింత బలహీనపరిచిందని మార్కెట్ విశ్లేషకులు పేర్కొన్నారు. నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎస్‌డీఎల్) రూ.4,011 కోట్ల ఐపీఓకు భారీ స్పందన లభించింది. శుక్రవారంతో ముగిసిన ఈ ఐపీఓకు ఇష్యూ సైజుతో పోలిస్తే 41.01 రెట్ల సబ్‌స్క్రిప్షన్ నమోదైంది. క్యూఐబీలకు కేటాయించిన వాటా షేర్లకు ఏకంగా 103.97 రెట్ల బిడ్లు రాగా.. సంస్థాగతేతర ఇన్వెస్టర్ల వాటా షేర్లకు 34.98 రెట్లు, రిటైల్ ఇన్వెస్టర్ల నుంచి 7.73 రెట్ల బిడ్లు దాఖలయ్యాయి. ఎన్ఎస్‌డీఎల్.. ఈ నెల 6న షేర్లను స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదు చేయనుంది. ఈ వారం మొత్తానికి సెన్సెక్స్ 863.18 పాయింట్లు (1.05 శాతం), నిఫ్టీ 271.65 పాయిం ట్లు (1.09 శాతం) నష్టపోయా యి. నిఫ్టీ గడిచిన ఐదు వారాలుగా నష్టాల్లో కొనసాగుతోంది. సూచీ ఇన్ని వారాలుగా నష్టాల్లో కొనసాగడం 2023 ఆగస్టు తర్వాత మళ్లీ ఇదే మొదటిసారి.

## రూ.44 కోట్లతో హైదరాబాద్ ప్లాంట్ విస్తరణ




ముంబై: అంతర్జాతీయ డ్రోన్ తయారీదారు ఫిక్సర్ నుంచి రూ.85 కోట్ల ఆర్డర్‌ను అందుకున్నట్లు ఏకేఎస్ఐ ఏరోస్పేస్ గ్రూప్ వెల్లడించింది. కంపెనీ హైదరాబాద్‌లోని ప్లాంట్‌లో డ్రోన్ డిజైన్, డ్రోన్ సబ్‌సిస్టమ్స్ తయారీ సహా ఆటోపైలెట్స్, లిథియం బ్యాటరీలు, బ్యాటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్ (బీఎంఎస్), నావిగేషన్ యూనిట్స్, కాంపోజిట్ ఎయిర్‌ఫ్రేమ్స్‌ను ఉత్పత్తి చేస్తోంది. కాగా వచ్చే రెండేళ్లలో రూ.44 కోట్ల పెట్టుబడితో హైదరాబాద్ ప్లాంట్ విస్తరణ, అప్‌గ్రేడేషన్ చేపట్టనున్నట్లు ఏకేఎస్ఐ ఏరోస్పేస్ ఎండీ పంకజ్ ఆకుల చెప్పారు. ఆపరేషన్ సింధూర్ తర్వాత కంపెనీ దేశీయంగా తయారు చేసిన డ్రోన్ కాంపోనెంట్స్‌కు మంచి గుర్తింపు లభించిందన్నారు. కంపెనీ తయారు చేసిన డ్రోన్స్‌ను భారత సైనిక దళాలు పూర్తి స్థాయిలో వినియోగించుకున్నాయని ఆయన వివరించారు. కాగా వచ్చే ఆర్థిక సంవత్సరం నాటికి కంపెనీ టర్నోవర్ రూ.35 కోట్ల నుంచి రూ.70 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నట్లు పంకజ్ చెప్పారు.

## బీఎస్ఎన్ఎల్ బంపర్ ఆఫర్

%న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) కొత్త కస్టమర్లను ఆకర్షించేందుకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. ఫ్రీడమ్ ప్లాన్ పేరుతో కేవలం రూపాయికే నెల రోజుల గడువుతో కూడిన 4జీ సేవల ప్లాన్‌ను శుక్రవారం ప్రవేశపెట్టింది. ఈ ఆఫర్ పరిమిత కాలం పాటే అందుబాటులో ఉ ంటుందని సంస్థ స్పష్టం చేసింది. బీఎసఎన్ఎల్ దేశవ్యాప్తంగా తన 4జీ సేవలను ఈ మధ్యనే అందుబాటులోకి తీసుకు వచ్చింది. స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల సందర్భంగా సంస్థ దేశీయంగా అభివృద్ధి చేసిన 4జీ సేవలను రూపాయికే నెల రోజులపాటు వినియోగించుకునే అవకాశం కల్పిస్తోంది. బీఎసఎన్ఎల్ పోటీదారులైన రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా ఇదే తరహా ప్రీ-పెయిడ్ ప్లాన్‌ను నెలకు రూ.349-399 స్థాయిలో అందిస్తున్నాయి.

## వేగం తగ్గిన వాహనం



న్యూఢిల్లీ: జూలై నెలలో ప్యాసింజర్ వాహన టోకు విక్రయాలు మందగించాయి. దేశంలో అతిపెద్ద కార్ల కంపెనీ మారుతి సుజుకీ ఇండియా విక్రయాల్లో వార్షిక ప్రాతిపదికన స్వల్ప పెరుగుదల నమోదు కాగా.. టాటా మోటార్స్, హ్యుండయ్ మోటార్ అమ్మకాలు మాత్రం తగ్గాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, కియా ఇండియా సేల్స్ మాత్రం వరుసగా రెండంకెల, ఏక అంకె వృద్ధిని నమోదు చేయగలిగాయి. గత ఏడాది జూలైలో మారుతి సుజుకీ దేశీయ విక్రయాలు 1,37,463 యూనిట్లుగా ఉండగా.. ఈ ఏడాది జూలైలో అమ్మకాలు 1,37,776 యూనిట్లకు పెరిగాయి. ఈ జూలైలో హ్యుండయ్ మోటార్ సేల్స్ 10% తగ్గి 43,973 యూనిట్లకు జారుకోగా.. టాటా మోటార్స్ మొత్తం అమ్మకాలు 12% క్షీణించి 39,521 యూనిట్లకు పడిపోయాయి. మహీంద్రా అండ్ మహీంద్రా దేశీయ విక్రయాలు 20 శాతం వృద్ధితో 49,871 యూనిట్లకు పెరిగాయి. కంపెనీ యుటిలిటీ వాహనాలకు మార్కెట్లో అధిక డిమాండ్ నెలకొనడం ఇందుకు దోహదపడింది. కియా ఇండియా మొత్తం అమ్మకాలు 8 శాతం పెరిగి 22,135 యూనిట్లకు చేరుకోగా, టయోటా కిర్లోస్కర్ మోటార్ అమ్మకాలు 3 శాతం పెరుగుదలతో 32,575 యూనిట్లకు, హోండా కార్ల మొత్తం విక్రయాలు 3% వృద్ధితో 7,524 యూనిట్లుగా నమోదయ్యాయి. జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్స్ అమ్మకాలు మాత్రం ఏకంగా 46% పెరిగి 6,678 యూనిట్లకు చేరాయి. ద్విచక్ర వాహన విభాగంలో చాలా కంపెనీల అమ్మకాలు ఆశాజనకంగానే ఉన్నాయి. గత నెలలో హోండా మోటార్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా (హెచ్ఎంఎస్ఐ) దేశీయ విక్రయాలు 4,66,331 యూనిట్లుగా నమోదుకాగా.. హీరో మోటోకార్ప్ సేల్స్ 4,12,397 యూనిట్లకు ఎగబాకాయి. టీవీఎస్ మోటార్ దేశీయ విక్రయాలు 21% వృద్ధితో 3,08,720 యూనిట్లకు చేరగా.. రాయల్ ఎన్‌ఫీల్డ్ అమ్మకాలు 25 శాతం పెరిగి 76,254 యూనిట్లుగా నమోదయ్యాయి. దేశీయంగా బజాజ్ ఆటో టూవీలర్ సేల్స్ 18 శాతం తగ్గి 1,39,279 యూనిట్లకు పడిపోగా..

## విస్తరణ బాటలో రంగీతా



: స్నాప్‌డీల్ మాతృసంస్థ ఏస్‌వెక్టర్‌కు చెందిన స్టెల్లారో బ్రాండ్స్... ఎథ్నిక్ వేర్ బ్రాండ్ రంగీతా హైదరాబాద్‌లో తన కార్యకలాపాలు విస్తరించింది. ఇందులో భాగంగా మౌలాలిలో కొత్త స్టోర్‌ను ప్రారంభించినట్లు స్టెల్లారో బ్రాండ్స్ సీఈఓ హిమాన్షు చక్రవర్తి తెలిపారు. కాగా కంపెనీ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో 7 స్టోర్లను నిర్వహిస్తోందన్నారు. కార్యకలాపాల విస్తరణలో భాగంగా తెలుగు రాష్ట్రాల్లోని ద్వితీయ, తృతీ య శ్రేణి పట్టణాల్లో కొత్తగా ఏడు షోరూమ్స్‌ను ఏర్పాటు చేయాలని చూస్తున్నట్లు చక్రవర్తి చెప్పారు.

## అనిల్ అంబానీకి షాక్.. లుక్ అవుట్ నోటీస్ జారీ చేసిన ఈడీ

బిజినెస్ డెస్క్: రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) షాక్ ఇచ్చింది. 3 వేల కోట్ల లోన్ మోసం కేసుకు సంబంధించి ఇవాళ(శుక్రవారం) లుక్ అవుట్ నోటీస్ జారీ చేసింది. గురువారం నాడు విచారణకు హాజరు కావాలని ఆదేశిస్తూ ఈడీ సమన్లు జారీ చేసింది. అనంతరం మరుసటి రోజే లుక్ అవుట్ నోటీసులు ఇచ్చింది. సాధారణంగా ఈడీ కేసు ఎదుర్కొంటున్న వ్యక్తులు దేశం విడిచిపోకుండా లుక్ అవుట్ నోటీసులు జారీ చేస్తుంటారు. లుక్ అవుట్ నోటీసులు జారీ అయిన వ్యక్తులు దేశం విడిచిపోవటానికి అవకాశం ఉండదు.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006